# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 10 నవంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 183 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 05:51 PM దిన ఆనందాది యోగము : మాతంగ యోగము , ఫలితము: వాహన లాభం ,పెద్దల దర్శన భాగ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నేడు పాలమూరులో సిఎం రేవంత్ పర్యటన

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హైదరాబాద్,నవంబర్9(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఉదయం మహబూబ్‌నగర్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఆయన చేయనున్నారు.

మిగతా 2లో..

## 14 నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు

నెహ్రూ జయంతి నుంచి సోనియా బర్త్‌డే వరకు నిర్వహణ

భట్టి అధ్యక్షతన కమిటీ భేటీ

హైదరాబాద్,నవంబర్9(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు

మిగతా 2లో..

## 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ

- దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్
- ఎటిఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు
- మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



ముంబై,నవంబర్9(ప్రజాజ్యోతి): ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల

మిగతా 2లో..

## పాలన అంటే ఆషామాషీ కాదు

- వాన్ని లోపలేద్దాం.. వీన్ని లోపలేద్దాం అంటే కుదరదు
- మళ్లీ వందశాతం అదికారంలోకి రావడం ఖాయం
- 11నెలల కాంగ్రెస్ పాలనతో ఏం కోల్పోయామో ప్రజలు గుర్తించారు
- పాలకుర్తి నియోజకవర్గ నేతలతో సీఎం కేసీఆర్ మాటామంతీ



గజ్వేల్,నవంబర్9(ప్రజాజ్యోతి): ఈ పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చిందని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని, రావాలని కూడా ప్రజలు చెబుతున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ భారాస నేతలతో కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారాస నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు. ప్రజలు బాధ్యత ఇస్తే.. అంతే బరువుతో సేవ చేయాలన్నారు. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకంటే 90 శాతం ఎక్కువే చేశామని కేసీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట పలువురు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు. చాలా గ్యాప్ తరువాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన గులాబీ దళపతి కేసీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తనదైన శైలిలో

మిగతా 12లో..

## ధాన్యం కేంద్రాల్లోనే మొలకలొస్తుంటే సీఎంకు సిగ్గులేదా..?

రైతులపై రేవంత్‌ది బస్మాసురహస్తం

రైతులంటే ఎందుకంతా చులకన..?

వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కిషన్‌రెడ్డి



భువనగిరి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) : 25 రోజులుగా వరి కొనుగోలు కేంద్రాల వద్దనే ఉండటంతో అక్కడే వాటికి మొలక లొస్తున్నాయని, వాటిని చూసైనా సీఎం రేవంత్‌కు సిగ్గు అనిపించడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రైతులపై కాంగ్రెస్ బస్మాసుర హస్తంగా మారిందన్నారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంతోపాటు రేవన్నపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 20 రోజులైనా కాంగ్రెస్ సర్కారు ధాన్యం కొంటలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేశారు. అయితే స్విచ్ ఆఫ్ రావడంతో అడిషనల్ కలెక్టర్‌తో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ట్రాన్స్?పోర్టు, బస్తాలు, బస్తా సుతిల్?, హమాలీ చార్జీలు ఇలా మొత్తం కేంద్రమే రాష్ట్రానికి చెల్లిస్తుందన్నారు. సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ సహా ఐకేపీ వారికి కూడా కేంద్రమే కమిషన్ ఇస్తున్నదని, రాష్ట్ర సర్కారు కొనుగోళ్ల కోసం ఒకవేళ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తుందని తెలిపారు. రైతుల ధాన్యం కొనడంలో

మిగతా 2లో..

## కులగణనపై మీ వైఖరేంటి?

మీరు దేశంలో దీనిని చేపడతారా లేదా?

ఎంపీ లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం సవాల్



హైదరాబాద్,నవంబర్9(ప్రజాజ్యోతి): కులగణనపై మీ అభిప్రాయం ఏమిటో స్పష్టంగా చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బిజెపిని డిమాండ్ చేసింది. బిసిల పట్ల మీ వైఖరేంటో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కుల గణనకు బీజేపీ అనుకూలమా కాదా అన్నది ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. శనివారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును పూసిందని ఆరోపించారు.

మిగతా 2లో..

## ప్రధాని మోడీ అబద్దాల ప్రచారం ఆపాలి

అప్పటి వరకు నిజాలు చెబుతూనే ఉంటాం

మహారాష్ట్ర ప్రచారంలో సిఎం రేవంత్



ముంబై,నవంబర్9(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఆయన అబద్దాలు మాననంత వరకు నిజాలు చెబుతూనే ఉంటామని అన్నారు. తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేరుస్తున్నామని.. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోడీ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

మిగతా 2లో..

## పితృస్వామ్యం ఉందని నిందించొద్దు

అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారు

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

బెంగళూరు,నవంబర్9(ప్రజాజ్యోతి): పితృస్వామ్యం ఉందని నిందించొద్దని, అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారని మహిళా సాధికారత, పితృస్వామ్యంపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పితృస్వామ్యం మహిళ ఎదుగుదలను అడ్డుకుంటే ఇందిరా గాంధీ ఏ విధంగా ప్రధానమంత్రి అయ్యారని ప్రశ్నించారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో సమానత్వం ఉందని స్త్రీ, పురుష వివక్షత లేదన్నారు. మహిళా సాధికారతపై అడిగిన ప్రశ్నపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. 'భారత్‌లో మహిళల ఎదుగుదలను పితృస్వామ్యం అడ్డుకుంటే.. మరి ఇందిరాగాంధీ ప్రధాని ఎలా అయ్యారు..? ఇలాంటివి విని మోసపోకండి. మీ కోసం మీరు నిలబడి, తర్కయుక్తంగా మాట్లాడితే. ఏ పితృస్వామ్యం మిమ్మల్ని, మీ ఎదుగుదలను అడ్డుకోలేదు' అని సీతారామన్ పేర్కొన్నారు. అయితే.. మహిళలకు తగిన సౌకర్యాలు కల్పించడం లేదని, దీని కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఆవిష్కర్తలకు ఉన్న అవకాశాలపై అడిగిన ప్రశ్నకు ఆమె బదులిచ్చారు. 'ప్రధాని మోదీ ఆవిష్కర్తలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించారు. కొత్త ఆవిష్కరణల కోసం కేంద్రం కృషి చేస్తోంది. అది మాత్రమే కాకుండా ఆవిష్కరణలకు తగిన మార్కెట్లను కనుగొనేందుకు కృషి చేస్తోంది' అని తెలిపారు. మొత్తం ప్రభుత్వ కొనుగోళ్లలో 40 శాతం ఎమ్ఎస్ఎమ్ఈల నుంచే వస్తున్నాయని వెల్లడించారు. దీనివల్లే 2 లక్షల స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయని.. అందులో 130 యూనికార్న్‌లుగా అవతరించాయని అన్నారు.




## దళితుల ధర్నాతో దద్దరిల్లిన హుజురాబాద్

- వేల మంది దళితులతో ధర్నాకు కదిలిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి
- ధర్నాని అడ్డుకొని ఎమ్మెల్యే, దళితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



హుజురాబాద్, నవంబర్ 9, ప్రజా జ్యోతి : దళిత బంధు రెండో విడత వెంటనే విడుదల చేయాలంటూ, రెండో విడత రాని బాధితులు శనివారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే ఇంటి వద్ద ఏర్పాటుచేసిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు పెట్టకముందే కొంతమంది దళితులు కౌశిక్ రెడ్డిని మీరు మా వెంట చౌరస్తాకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ధర్నా చేసి దరఖాస్తు స్వీకరణ చేస్తే బాగుంటుందని పేర్కొనడంతో దళితులతో కలిసి హుజురాబాద్

మిగతా 12లో..

## మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కేకు ముక్కల్లా ప్రాజెక్టులు

ప్రాజెక్టులో భారీగా అవినీతి

మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

హైదరాబాద్, నవంబర్ 9 (ప్రజాజ్యోతి): నారాయణపేట..కొడంగల్ లిఫ్ట్ పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు అప్పగించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లిఫ్ట్ ద్వారా రేవంత్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడుతు న్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కేకు

మిగతా 12లో..

## ఇక్కడ మీకేం పని..?

తెలంగాణ అధికారులను నిలదీసిన ఏపీ అధికారులు

నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు

నల్లగొండ,నవంబర్ 9 (ప్రజాజ్యోతి): నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద రీడింగ్ విషయంలో ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వివాదం చెలరేగింది. శనివారం ఉదయం సాగర్ కుడి కాలువ వాటర్ లెవల్స్ తీసుకోవడానికి తెలంగాణ అధికారులు వెళ్లారు. దీంతో ఆంధ్ర అధికారులు వారిని అడ్డుకుని.. ఇక్కడ మీకేం పని అంటూ నిలదీశారు. నీటి విడుదలకు సంబంధించిన

మిగతా 12లో..

## మూసికన్నా రేవంత్ నోరు అబద్దాల కంపు

బిఆర్ఎస్ ప్రజల పక్షాన ఉంటది

- సర్వే కు వచ్చినోళ్లకు రుణమాఫీ చేయమని సర్వే లో రాయించండి
- మూసీ మురికికి కారకులు కాంగ్రెస్, టిడిపి నేతలు
- ఎప్పుడూ ఎన్నికలు వచ్చిన వంద సీట్లు గ్యారెంటీ
- మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరవాలి
- సింఖర్చికి విలువలేకుండా చేస్తున్న రేవంత్ రెడ్డి
- రైతు గర్జనలో మాజీ మంత్రి హరీష్ రావు.. రైతు గర్జన విజయవంతం



కొల్చారం(ప్రజాజ్యోతి) : సోయి లేకుండా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు దుయ్య బట్టారు. రైతుల ధాన్యం ఎప్పుడూ కొంటారో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం కొనక పోవడంతో రైతులు దాన్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రం కొల్చారంలో నర్సాపూర్ శాసనసభ్యులు సునీతా లక్ష్మారెడ్డి అధ్యక్షతన చేపట్టిన బిఆర్ఎస్ రైతు గర్జన కు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్యేలు,చింత ప్రభాకర్, మాణిక్ రావు,ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, యాదవ రెడ్డి,దేశపతీ శ్రీనివాస్,బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ లు హాజరైయ్యారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## గత్తర రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్, వైకాపా!

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు పార్లమెంట్‌లోనూ ప్రాతినిధ్యం లేదు. అలాగే అసెంబ్లీలో విపక్షంగా తగినంత బలంగా ఉన్నా..నిమర్శనాత్మక వైఖరి మాత్రం అవలంబించడం లేదు. ఎపిలో అసెంబ్లీకి ఎన్నికైన వైకాపా నేతలు జగన్ సహా, ఆయన ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు రాబోమని భీష్మించారు. ఎపిలో 11నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగనుండగా, విపక్ష హోదా లేదు కనుక అసెంబ్లీకి రానని జగన్ ప్రకటించారు. ఇంతకన్న దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఆయనది వితండవాదం తప్ప మరోటి కాదు. అధికారం లేకపోతే ప్రజాసమస్యలపై పోరాటం చేయలేమని వారు చెప్పకనే చెప్పారు. తెలంగాణలో కూడా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. వీరికి అధికారం, అక్రమ సంపాదనలే ముఖ్యమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇకపోతే విపక్షమంటే అధికార పక్షాన్ని విమర్శించడం మాత్రమే అన్న సూత్రం మీద ఎపిలో వైకాపా, తెలంగాణలో బిఆర్ఎస్ నడుచుకుంటున్నాయి. ఏ పనైనా చేయని ..అందులో విమర్శలు చేయడం, గుడ్డుమీద వెట్రుకలు ఏరడం నేర్చుకున్నాయి. ఇంతటి బాధ్యతా రాహిత్య విపక్షాలను చూసివుండం. అధికారంలో ఉంటే ప్రజలతో సంబంధం లేకుడా ఈ రెండు పార్టీలు పాలన చేశాయి. ప్రజలను దగ్గరకు రాకుండా కంచెలు వేసుకున్నాయి. ఇనుప గడీలను కట్టుకున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అందినకాడికి దోచుకున్నాయి. రాష్ట్రలను అప్పుల కుప్పగా చేశాయి. ఇప్పుడు అధికారం పోవడంతో ఈ రెండు పార్టీల నేతలు గగ్గోలు పెడుతున్నాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే తమదే అధికారం అని తొడలు చరుస్తున్నాయి. వీరి కోసం ఇప్పుడు ఎన్నికలు పెట్టాలేమో. ఎన్నికల సంఘం కూడా వీరి గురించి ఆలోచిస్తే మంచిది. నిజానికి పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణలో బిఆర్ఎస్‌కు ఒక్కసీటు కూడా రాదని సర్వేలన్నీ తెలిపాయి. అనుకున్నట్టుగానే ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు దక్కలేదు. అయినా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. చేసిన అప్పుల గురించి మాట్లాడరు. తప్పుల గురించి మాట్లాడరు. జాతీయ పార్టీగా ప్రకటించుకున్నా..కనీసం ఓ నాలుగైదు ఎంపి సీట్లు గెలిచివుంటే పార్టీ మనుగడ సాధ్యం అయ్యేది కానీ అలా జరగేలదు. బిఆర్ఎస్ పార్టీలో నిరంకుశ విధానాలు తట్టుకోలేకపోతున్నామని అనేకులు ఇప్పటికే ప్రకటించారు. అందుకేనేమో ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరారు. పలువురు ఎమ్మెల్యేలు జారుకున్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటిఆర్ రంగంలోకి దిగారు. హరీష్ రావు, కెటిఆర్ ఇద్దరూ రోజూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తూ..ప్రజల్లో ఉండడానికి పనిచేస్తున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు నానా తంటాలు పడుతున్నారు. రైతులను పరామర్శించే కార్యక్రమాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం కానరావడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమని విమర్శలు చేస్తోంది. మాతో 20మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీరాలు పలుకుతుంది. తనముందున్న అన్ని అస్త్రాలను ఉపయోగించాలని చూస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. రేవంత్ ప్రభుత్వం కూలుతుందని, అధికారులు జాగ్రత్త అని కెటిఆర్ హెచ్చరిస్తున్నారు. ఎపిలో కూడా జగన్ సరిగ్గా ఇంలాటి హెచ్చరికలే చేస్తున్నారు. ఇరువురి ఎజెండా ఒక్కటే కావడంతో ఒకే రకమైన లెక్కలతో ముందుకు పోతున్నారు. దీనికితోడు సిఎం రేవంత్‌రెడ్డి తీరుపై సానుకూల దృక్పథం రోజురోజుకూ బలపడుతోంది. అన్నింటికి మించి దొరల పాలనలకు దూరంగా ఉన్నామన్న భరోసా ప్రజల్లో వచ్చింది. అసెంబ్లీ,పారలమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు చెక్ పెట్టిన కాంగ్రెస్ ..మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ప్రజల్లోకి వెళ్లి అనేక కార్యక్రమాలు చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మరింతగా దిగజారింది. ఆ పార్టీ మరో నాలుగేళ్లు ఓపిక పట్టేందుకు సిద్దంగా లేదు. ఎపిలో జగన్ కూడా అధికారం మరిగిన కారణంగా అధికారం లేకుండా ఉండలేక పోతున్నారు. అవినీతిలో కూరుకుపోయిన గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ... పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు బిఆర్ఎస్ నేతలు కామెంట్స్ చేస్తున్నారు. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని కెటిఆర్ అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఆ పార్టలో గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు. రాష్ట్రంలో గందర గోళ రాజకియాలు ఉంటాయని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని కేసీఆర్ సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడం అనే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది.

## ప్రధాని మోడీ అబద్ధాల ప్రచారం ఆపాలి

మొదటిపేజీ తరువాయి..

అయ్యారు. విభజన రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అంటే శివాజీ మహారాజ్ గుర్తకు వస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని గెలిపించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు.



శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోదీ అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని మోడీ వేసిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్దాలు చెబుతున్నారు. ఆయన అబద్దాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

### 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు

# ఎందుకు ప్రేమ

మొదటిపేజీ తరువాయి..

ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ(ఓ÷ఎం) అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయని మోడీ ఆరోపించారు. మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే



అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు. మధ్య ప్రదేశ్‌లోని మ్హోలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢిల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోడీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోడీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ ఎ÷-లాన్ అని, అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం చేశారని మోడీ అన్నారు. దేశం దుర్బలంగా ఉంటేనే తాను పటిష్ఠం కాగలనని కాంగ్రెస్‌కు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. గడచిన రెండు విడతలలో తన ప్రభుత్వం నాలుగు కోట్ల మందిపేద ప్రజలకు ఇళ్లు సమకూర్చగలిగిందని, మరి మూడు కోట్ల ఇళ్లు నిర్మించనున్నదని మోడీ తెలిపారు, తన మూడవ విడతలో మహారాష్ట్రలోని వాధవాన్ రేవుతో సహా అనేక లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే దేశంలోనే అతి పెద్దది అవుతుందని ప్రధాని మోడీ చెప్పారు.

## నేడు పాలమూరులో సిఎం రేవంత్ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

అమ్మాపురం కురుమూర్తి స్వామి ఆలయంలో సిఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. రూ.110 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ప్రస్తుతం సిఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో ఉండగా శనివారం రాత్రి హైదరాబాద్‌కు సిఎం తిరిగివచ్చారు.

## 14 నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఏడాదిగా చేసిన పనులను ప్రలజకు వివరించాలని నిర్ణయించారు. ప్రజా విజయోత్సవాలు ఏవిధంగా జరపాలి, ఏ అంశాలపై ప్రచారం చేయాలనే దానిపై విధివిధానాలు రూపొందించేందుకు భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ సమావేశమైంది. ఈ మేరకు ఉత్సవాల నిర్వహణపై శనివారం జరిగిన సబ్‌కమిటీ భేటీలో పలు నిర్ణయాలు తీసుకోవడంతోపాటు రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు. దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభించి.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వరకు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించింది. విజయోత్సవాల్లో భాగంగా భారీగా సాంస్కృతిక



కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ 25 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపైనా ప్రజలకు ఈ కార్యక్రమాల ద్వారా వివరించనున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మొదలుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు ఈ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భేటీ అనంతరం భట్టి మాట్లాడుతూ.. 'ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఉస్మానియా ఆస్పత్రి, స్పోర్ట్స్ వర్సిటీకి శంకుస్థాపన చేస్తాం. 28న పారామెడికల్, 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభిస్తాం. ఉత్సవాల్లో భాగంగా పలు కంపెనీలో ఒప్పందాలు చేసుకుంటాం. గ్రూప్-4కు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తాం. డిసెంబర్ 9న హైదరాబాద్‌లో భారీగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తాం' అని తెలిపారు.

# కులగణనపై మీ వైఖరేంటి?

మొదటిపేజీ తరువాయి..

లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 'బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సొరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అభిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం. కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. బీఆర్ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి.. వీలయితే సపోర్ట్ చేయాలి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 'మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ అన్నట్లు కులగొట్టిన ప్రాంతాలకు వస్తాం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు, వారిచ్చిన గ్యారంటీలు ఏమయ్యాయి. ముందుగా చెప్పాలి. కిషన్ రెడ్డి ఏవిధంగా హైదరాబాద్‌కు ఉపయోగపడుతున్నారో టవర్ సర్కిల్ దగ్గర చర్చకు సిద్ధమా అంటే సప్పుడు చేయలేదు. జైలు కట్టినం కేసీఆర్ కుటుంబం అంతా జైలుకే అని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్‌ని పామ్‌హౌస్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయట్లేదని బండి సంజయ్ అంటున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని మేము అరెస్ట్ చేయం. కేటీఆర్ , కేసీఆర్, హరీష్ రావులను అరెస్ట్ చేస్తామని మేము అనలేదు. పదేళ్లు అధికారంలో ఉండి ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ పట్టింది మీరు కాదా. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాబోయే పార్లమెంట్ సెషన్‌లో ఢిల్లీకి వెళ్లి కొట్లాడతాం. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండక పోతే మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.


## ఎమ్మెల్యే పాడి అరెస్ట్ అప్రజాస్వామికం

నిజామాబాద్,నవంబర్9(ప్రజాజ్యోతి): దళితబంధు రెండో విడత డబ్బులు విడుదల చేయాలని ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలియజేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, లబ్దిదారులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రశ్నించిన వారందరిపై కేసులు పెట్టడం, దాడులు చేయడమేనా ప్రజా పరిపాలనా అని నిలదీశారు. ఇదేనా మీరు చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలన ఎమ్జ్గ÷న్సీ రోజులను తలపిస్తుందని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఒక శాసనసభ్యుడు అని చూడకుండా ఇంత రాక్షసంగా వ్యవహరిస్తారా అని మండిపడ్డారు. ప్రజల చేత ఎన్నుకోబడి.. అదే ప్రజల పక్షాన నిలబడిన ఎమ్మెల్యేపై మీ కనుసన్నల్లోనే పోలీసులు దాడులు చేస్తున్నారని అన్నారు. ఇంత కర్కశంగా వ్యవహరిస్తూ ఉంటే ఇక సామాన్య ప్రజలకు మీ పాలనలో రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఎన్ని దాడులు చేసినా, అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు వ్యవహరించిన తీరుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బాధ్యులైన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్‌ను దుర్భాషలాడటమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఒక సీఎం ప్రతిరోజూ బజారు భాష మాట్లాడటం సిగ్గు చేటు అని విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయిని రేవంత్ రెడ్డి దిగజారుస్తున్నాడని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్‌చేశారు. కాంగ్రెస్ నేతల మాదిరిగా బూతులు మాట్లాడి తమ స్థాయిని దిగజార్చుకోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి చల్లగుండాలని బీజేపీ కేంద్ర సహాయమంత్రి రోజూ సహకరిస్తూ తాపత్రయ పడుతున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఒకరిద్దరు బీజేపీ నేతలు మినహా అందరూ ఊడిగం చేస్తున్న విషయం రోజూ కళ్ల ముందు కనిపిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీల అమలుపై నిలదీయకుండా, కాంగ్రెస్ పార్టీకి కష్టం రాకుండా బీజేపీ కాపాడుతున్నదని విమర్శించారు. పత్తికి మద్దతు ధర కోసం, వరి ధాన్యానికి రూ.500 బోనస్ కోసం బీజేపీ నేతలు, 8 మంది ఎంపీలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. ప్రతిపక్షంగా ప్రజల తరఫున నిలదీస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడతామంటే నోరు మూసుకుని కూర్చునేది లేదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. నిందలు మీరే వేసి, కేసులు మీరే పెట్టి, శిక్షలు మీరే వేస్తారా అని మండిపడ్డారు. ఈ దేశంలో రాజ్యాంగం, న్యాయవ్యవస్థ చనిపోయిందా అని ప్రశ్నించారు. తమకు అధికారాన్ని శాశ్వతంగా ఇచ్చినట్లు, బీఆర్ఎస్‌ను శాశ్వతంగా ఓడించినట్లు కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ కట్టించిన ఆలయాన్నే రేవంత్ రెడ్డి దర్శించుకున్నారని అన్నారు. ఇంకా వెయ్యి ఏండ్లయినా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం కేసీఆర్‌ను గుర్తుచేస్తూనే ఉంటుందని తెలిపారు. ప్రజల కోసం నిత్యం పాటుపడే వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. అలాంటి కేసీఆర్‌ను దుర్భాషలాడటమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.ఒక ముఖ్యమంత్రి అయ్యి ఉండి ప్రతిరోజూ బజారు భాష మాట్లాడటం సిగ్గు చేటు అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థాయిని రేవంత్ రెడ్డి దిగజారుస్తున్నాడని విమర్శించారు.పాలమూరు బిడ్డవై ఉండి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను 11 నెలలుగా పడావుగా పెట్టావని రేవంత్ రెడ్డిపై నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ఒక్క రోజు కూడా దానిని సందర్శించడం, సమీక్ష చేయడం చేయలేదని విమర్శించారు. నిజంగా చర్యలు తీసుకొని ఉంటే ఈ పాటికి జలాశయాలలో నీళ్లు నింపుకునే అవకాశం ఉండేదన్నారు. 90 శాతం పూర్తయిన ప్రాజెక్టు పనులను కొనసాగించకపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కృష్ణా జలాలను తరలించుకు పోవడానికి రాయలసీమ ఎత్తిపోతలతో ఏపీ వేసిన ఎత్తుగడలను అడ్డుకున్నామని తెలిపారు. జగన్ మొదలు పెట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడానికి చంద్రబాబు రాత్రింబవళ్లు పనిచేయిస్తున్నారని నిరంజన్ రెడ్డి తెలిపారు. జగన్ మొదలు పెట్టాడని దానిని ఆపలేదని చెప్పారు.

# ధాన్యం కేంద్రాల్లోనే మొలకలొస్తుంటే సీఎంకు సిగ్గులేదా..?

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర సర్కారుకు వచ్చిన ఇబ్బంది ఏంటి?' అని నిలదీశారు. స్థానిక అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులంటే అంత చులకనా.. అంత నిర్లక్ష్యమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వస్తే అందరు పరిగెత్తుతారు.. ఇదేనా రైతంటే ఈ ప్రభుత్వానికి గౌరవం అంటూ ఫైరయ్యారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ప్రభుత్వం ధాన్యం కాంటా చేయకపోవడంతో దళారులు తక్కువ ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారని విమర్శించారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఏంటని అధికారులను నిలదీశారు. ధాన్యం దళారుల పాల్జేసుకుని నష్టపోవడమే రైతులకు దిక్కా అంటూ మందలించారు.



## జనవరి 10న గేమ్ చేంజర్ విడుదల

### లక్నో వేదికగా టీజర్ విడుదల

లక్నో,నవంబర్9(ప్రజాజ్యోతి): రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. కియారా అడ్వాణీ కథానాయిక. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు దీనిని నిర్మిస్తున్నారు. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకుంటోన్న ఈ సినిమా జనవరి 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం శనివారం 'గేమ్ ఛేంజర్' టీజర్ విడుదల చేసింది. ప్రభుత్వ అధికారి పాత్రలో రామ్‌చరణ్ నటన, పవర్‌ఫుల్ సంభాషణలు సినీ ప్రియులను ఆకట్టుకునేలా ఉన్నాయి. తమన్ అందించిన మ్యూజిక్ టీజర్‌ను మరింత ఎలివేట్ చేసింది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బ్జడెట్ పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్' ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో 10 జనవరిన గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. శనివారం లక్నోలో ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. అభిమానుల మధ్య జరిగిన ఈ వేడుకకు భారీ స్పందన లభించింది. మెగాభిమానులు, ప్రేక్షకులు భారీగా ఈ వేడుకకు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ.. మా కోసం ఇక్కడి వరకు వచ్చిన మీడియా, ఫ్యాన్స్ అందరికీ థాంక్స్. శంకర్ ఈ రోజు ఇక్కడ లేరు. ఆయనని ఈ స్టేజ్‌పై మిస్ అవుతున్నాం. ఆయన ÷నైల్ పనుల్లో బిజీగా ఉన్నారు. ఆయనతో కలిసి పని చేయడం అదృష్టం. ఇండియాలో లక్నో చాలా పెద్ద నగరం. ఇక్కడ మనుషులు మనసులు కూడా చాలా పెద్దవి. మా గత చిత్రాన్ని ఇక్కడ పెద్ద మనసుతో ఆదరించారు. ఈ రోజు ఇక్కడ టీజర్ లాంచ్ జరగడం ఆనందంగా ఉంది. గేమ్ చేంజర్‌కు నార్త్ అంతా ఇదే సౌండ్ మోగాలని అన్నారు. హీరోయిన్ కియారా అద్వానీ మాట్లాడుతూ.. లక్నోలో మా చిత్ర ప్రయాణం ప్రారంభించడం ఆనందంగా ఉంది. నేను ఇక్కడకు రావాలని చాలా రోజుల నుంచి ఎదురు చూశాను. శంకర్ గారి వల్ల ఈ రోజు మేం ఇక్కడకు వచ్చాం. రామ్ చరణ్‌తో మళ్లీ పని చేయడం ఆనందంగా ఉందని తెలిపారు.

**CHANGE OF NAME**

I, **AYSHA BEGUM YAHIYA BIN AHMED D/O YAHIYA BIN AHMED (old name)** born on 20-05-2006 at Madina KSA earlier was Holding Passport No. P2975671 hereby Changing my Name and henceforth in future I would be known as **AYSHA BEGUM D/O YAHIYA BIN AHMED (new name)** H.No.1-14-601/1, Dwarakanagar, Kagaznagar komarabheem, Asifabad-504296, Telangana State.

**DECLARANT.**
**AYSHA BEGUM**
**D/O YAHIYA BIN AHMED**

**Place: Kagaznagar**
**Date: 09-11-2024**

## లక్ష దీపోత్సవానికి భూమి పూజ

బెల్లంపల్లి, నవంబర్ 09(ప్రజా జ్యోతి)
బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్ టు గ్రౌండ్ లో ఈనెల 11న ఎమ్మెల్యే గడ్డం వినోద్



దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక దీపోత్సవం కార్యక్రమానికి సంబంధించిన పనులను శనివారం మున్సిపల్ అధ్యక్షురాలు జక్కుల శ్వేత ప్రారంభించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కార్తీకదీపోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, ఏసీపీ రవికుమార్, నాయకులు మునిమంద రమేష్, దెబ్బటి రమేష్ భూపెల్లి రాజేశ్వర్, జక్కుల శ్రీధర్, చిట్యాల మధులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి: జిఎం

బెల్లంపల్లి, నవంబర్ 09(ప్రజా జ్యోతి):
రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని బెల్లంపల్లి ఏరియా జిఎం శ్రీనివాస్



అన్నారు. శనివారం బెల్లంపల్లి ఏరియాలోని గనులు, ఓసి, ఇతర విభాగాల ఉన్నతాధికారులతో శనివారం జీఎం కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 25 నుంచి జరిగే రక్షణ పక్షోత్సవాలను పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

కాగజ్ నగర్ టౌన్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి):
కాగజ్‌నగర్ పట్టణంలోని పాత ఆనంద్ టాకీస్ వద్ద గల ఓ గోదాం నుండి కుక్క



రాజేశం అను వ్యక్తి పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించుటకు డీసీఎం వాన్ లో లోడ్ చేస్తుండగా కాగజ్‌నగర్ ఎమ్మార్వో కిరణ్ కుమార్ పట్టుకోవడం జరిగింది. తమకు అందిన పక్కా సమాచారం మేరకు వెళ్లి పట్టుకోవడం జరిగిందని మరియు సదరు వ్యక్తిపై టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు బుక్ చేసి వ్యాన్ ను పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

## టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో సీఐ బుద్దే రవీందర్ కి సన్మానం

వాంకిడి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ స్టేషన్ లో నూతన సిఐగా బుద్దే రవీందర్



పదవి బాధ్యతలు స్వీకరించారు. శనివారం టిడిపి సీనియర్ నాయకులు పెరుగు ఆత్మారామ్,మొహర్లే లక్ష్మణ్, రవి,సీఐను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, హార్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## శివాలయం నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న కొండ గుర్ల వేదప్రకాష్ దంపతులు

బెల్లంపల్లి, నవంబర్ 09(ప్రజా జ్యోతి)
తెలంగాణా రాష్ట్రము, మహబూబాబాద్ జిల్లా ,స్టేషన్ గుండ్రాతిమడుగులో కాశి





విశ్వనాథ దేవాలయం మరియు శక్తీ పీఠాలలో ఒక్కటైనా శ్రీ చండీ మాతా దేవాలయము నిర్మాణం కార్తీక మాసంలో శంకు స్థాపన పనులు జరుగనున్నాయి. శివాలయం మరియు శక్తీ పీఠాలలో ఒక్కటైనా శ్రీ చండి మాత దేవాలయం నిర్మాణము కొరకు "కొండగొర్ల వేదప్రకాష్ తిరుమల దంపతులు బెల్లంపల్లి వాసులు శివాలయం నిర్మాణం మరియు శ్రీ చండి మాతా దేవాలయం నిర్మాణము కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శివ లింగం విగ్రహ ప్రతిష్టాపన కొరకు" శివ లింగం విగ్రహాన్ని" అందిస్తున్నారు..ఇందులో భాగంగానే భూమి పూజ కార్యక్రమం లో విగ్రహ ప్రదాత అయిన కొండగుర్ల వేద ప్రకాశ్ దంపతులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వారికి వేద పండితులు ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది.వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ చండీ మాతా,శివయ్య ఆశీర్వాదం ఎల్ల వేళల సుఖ సంతోషాలు ఇవ్వాలని ఆశీర్వదించడం జరిగింది.

# జిల్లా కూచిపూడి కళాకారుల ప్రతిభ

### తెలుగువారి గొప్ప నృత్య సంపద కూచిపూడి
### నాట్య గురువు అన్నం కల్పన శిష్య బృందానికి "ఇంగ్లీష్ బుక్ ఆఫ్ రికార్డ్" సత్కారం సన్మానం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):
భారతీయ శాస్త్రీయ సంప్రదాయ నృత్యాలన్నీ దేవుళ్లను ఆరాధిస్తూ కొనసాగుతాయి. అందుకే ఆయా అంశాలకు కళాకారులు పలికించే భావాల్లో ఆ భగవంతున్ని సాక్షాత్కరిస్తాడని వక్తలన్నారు. విశ్వ ఆర్ట్స్ ఆధ్వర్యంలో కార్తీక మాస నాట్యోత్తవం, బాలల దినోత్సవం పురస్కరించుకొని "ఇంగ్లీష్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్" కొరకై హైదరాబాద్ బొగ్గులకుంట తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు చక్కటి అంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించారు. భారతీయ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారు.హాఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివిధ రాష్ట్రాలకు చెందిన నాట్యగురువులు హాజరయ్యారు.. ఈ నాట్యోత్సవంలో మంచిర్యాల జిల్లా నుండి శ్రీ నందిని నృత్యాలయం ఫౌండర్, గురువు, నేషనల్ లెవెల్ డా ఏపీజే అబ్దుల్ కలాం ఎక్స్ లెన్స్ అవార్డు గ్రహీత, నాట్య విభూషణి శ్రీ అన్నం కల్పన గారి శిష్య బృందం సాధిక, ఆలోకి, నికిత, అభిజ్ఞ శ్రీ, కూచిపూడి నాట్య ప్రదర్శనలు చెశారు. వారి ప్రతిభను గుర్తించి. "ఇంగ్లీష్ బుక్ ఆఫ్



రికార్డ్" ను ప్రధానం చేశారు.. అనంతరం గరువు అన్నం కల్పన ను "ఇంగ్లీష్ బుక్ ఆఫ్ రికార్డు" తో ఘనంగా సత్కరించి సన్మానించారు.

# సమగ్ర కుటుంబ సర్వే పై తస్మాత్ జాగ్రత్త...

### సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి...
### వివరాలకంటే ముందు ఎన్యుమరేటర్ గురించి ఆరా తీయండి
### మోసగాళ్ల మాయలో పడి మోసపోకండి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 9 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విషయము అందరికీ విధితమే. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లా కలెక్టర్లకు ఇచ్చిన ఆదేశాల మేరకు సర్వే కార్యక్రమానికి సంబంధించిన విధివిధానాలను రూపొందించి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించి సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది.అందులో భాగంగానే ఎన్యూమరేషన్ బ్లాక్ లుగా కేటాయించి ప్రతి బ్లాక్ క్రింద 150 ఇండ్లను తీసుకొని ఒక ఎన్యుమరెటర్ ను నియమించి సర్వే నిర్వహిస్తున్నది.ఈ సర్వే సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల ఇతర అన్ని అంశాలను ఇందులో పొందుపరుస్తారు కాబట్టి ఇదే అదునుగా భావించి సైబర్ నేరగాళ్ల తో పాటు అనేక రకాల మోసగాళ్లు అమాయక ప్రజలను మోసం చేయడానికి ఆస్కారం ఎక్కువ ఉంది.సర్వే ప్రక్రియలో వివరాల నమోదు కొరకు ప్రభుత్వ ఉపాధ్యాయులు,పంచాయితీ కార్యదర్శులు,అంగన్వాడి టీచర్లతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలకు చెందిన సిబ్బందిని జిల్లా అధికారులు నియమించారు. వీరితో పాటు పర్యవేక్షకులను కూడా నియమించారు. వివరాల నమోదు కోసం మీ ఇంటికి వచ్చిన వారు సరైన వారా కాదా అనే విషయాన్ని మీరే తెలుసుకోవాలి. వివరాలు అందజేసే ముందు వచ్చిన ఎన్యూమారెటర్ అధికారులు పంపించిన వారేనా కాదా అనే విషయాన్ని తెలుసుకోవలసిన బాధ్యత మీ పైనే ఉంది. ఏదైనా అనుమానం కలిగిన ఎడల పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలి. సైబర్




నేరగాళ్ల చేతిలో పడి మీ సమాచారాన్ని మొత్తం వారికి అందజేసి తర్వాత బాధపడకండి అని జిల్లా అధికారులు, పోలీస్ శాఖ వారితోపాటు కొన్ని వీడియోలు కూడా సోషల్ మీడియాలో ఇంటింటి కుటుంబ సర్వే పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయి. ఏది ఏమైనా ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో మీరు వెల్లడి చేసే వ్యక్తిగత వివరాలతో పాటు కుటుంబ వివరాలపై తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో కళాకారు ల కు కొదవ లేదు

### యువత చిత్ర పరిశ్రమలో కూడా రాణించాలి
### మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 9, (ప్రజా జ్యోతి):
ఆదిలాబాద్ జిల్లాలో కళాకారు లకు కొదవలేదని అదిలాబాద్ అందాలు సినీ పరిశ్రమతో పా టు టూరిస్టులను సైతం ఆకట్టు



కుంటుందన్నారు. యువత సిని మా రంగంలో తమ కలను ని రూపించుకుంటూ ఉన్నత స్థా నాలకు ఎదగాలని మాజీ మం త్రి జోగు రామన్న అన్నారు. శని వారం యాదవ సంఘం భవనం లో నూతన సినిమా ప్రారంభో త్సవానికి క్లాప్ కొట్టి సినిమా షూటింగ్ ను ప్రారంభించారు. ఏబి క్రియేషన్ ఆధ్వర్యంలో డైరె క్టర్ గాజు గౌడ్ దర్శకత్వంలో నూతన చిత్రం అనాథ ప్రేమ షూటింగ్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా జోగు రామ న్న పాల్గొని ప్రారంభించారు. మొదట వినాయకుడి చిత్రప టం వద్ద ప్రత్యేక పూజలు నిర్వ హించి చిత్ర యూనిట్ సభ్యుల కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ యువత కళా నైపుణ్యానికి పదును పెడుతూ చిత్ర పరిశ్రమల్లో కూడా రాణిం చాలని పిలుపునిచ్చారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం 4వేల కోట్ల రూపాయలతో ఆదిలా బా ద్ ను గణనీయంగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. చిన్నపాటి సినిమాలకు సైతం ఆదిలాబాద్ లొకేషన్ లో ఆతి థ్యం ఇవ్వడం జరుగుతుంద న్నారు. పలు సినిమాలలో సై తం ఆదిలాబాద్ ఎంతగానో పేరుపొందిందని అన్నారు. ఏపీ క్రియేషన్ వారిని అభినందిస్తూ వాటికి పూర్తి సహకారాన్ని అం దిస్తామని తెలిపారు. యువతీ, యువకులు వారి నటన కళా నైపుణ్యాన్ని మెరుగు పరుచు కుంటూ సినిమా చిత్ర పరిశ్రమ ల రాణించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, బట్టు సతీష్,చిన్న ప టేల్, డైరెక్టర్ గజ్జు గౌడ్, భూప తి, నారాయన్ రెడ్డి, హీరో క ళ్యాణ్ హీరో బిమేష్,హీరోయి న్ యోగితా, విల్లన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభద్రుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా : బాజీరావు పటేల్

నవంబర్ 9 ముధోల్ (ప్రజాజ్యోతి):
రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియోజకవర్గ పట్టాభద్రులు ఆలోచించి అవకాశం ఇవ్వండి పట్టాభద్రుల సమస్యలు పరిష్కారానికి తన



వంతు యువనాయకుడిగా అన్ని విధాలా కృషి చేస్తానని బీజేపీ మోర్చా రాష్ట్ర నాయకులు భోస్లే బాజీరావు పటేల్ అన్నారు. మండల కేంద్రమైన తానూర్ లోని వాగ్దేవి పాఠశాల, వివేకానంద పాఠశాల లో మండల పట్టాభద్రులతో సమావేశమై మాట్లాడారు. నియోజకవర్గంలోని పట్టాభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకవేళ బీజేపీ పార్టీ తరఫున ఎమ్మెల్సీ టిక్కెట్ వస్తే బరిలో నిలుస్తానని అన్నారు, ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు పై అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో పట్టాభద్రుల సంఘం జిల్లా నాయకులు పి.అరవింద్ రెడ్డి, చాకేటి లస్మన్న,మండల అధ్యక్షుడు షకీల్,నాయకులు జ్ఞానేశ్వర్,దుబాయ్ శీను, పట్టాభద్రులు భోజరాం, సాయినాథ్,రాజన్న, శ్రీనివాన్,మణిత,మంజుల,రాధా,అర్చన,వినిత,శుభాంగి శామాల,తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతు పక్షాన... మా పోరాటం

- -పత్తి రైతుల పక్షాన ప్రభుత్వాలను నిలదిస్తాం
- -తేమ పేరుతో రైతులను అష్ట కష్టాలు పాలు చేస్తున్న ప్రభుత్వం
- -కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతలను ఆగం చేస్తున్నాయి
- -పత్తికి మద్దతు ధరను పెంచాలి
- -అన్నదాతలకు అండగా అన్నగా నేనున్నాను
- -బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్

బోథ్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి)
పత్తి రైతుల పక్షానే తన పోరాటమని అన్నదాతల కోసం ప్రభుత్వాన్ని నిలదీయడమే కాకుండా రైతుల పక్షం కోసం ఎల్లప్పుడూ తాను పోరాటం చేస్తానని పత్తి రైతుకు లాభం చేకూరే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం కొనసాగిస్తామని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం ఆయన బోథ్ మండలంలోని స్వప్న జిన్నింగ్ లో కొనసాగుతున్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ శ్రేణులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని, పత్తి రైతులకు కనీస మద్దతు ధర కల్పించకుండా తేమ శాతంతో వారిని పిక్కుతింటున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. ముఖ్యంగా తేమ శాతం పేరుతో తమను అష్ట కష్టాల పాలు చేస్తూ నష్టపరుస్తున్నారని, దీంతో ధర రాక తాము మోసపోతున్నామని తెలియజేశారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే పత్తికి మద్దతు ధరతో పాటు తేమ శాతం కూడా పెంచేంత వరకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పోరాడుతానని అన్నారు. సీసీఐ అధికారులు కచ్చితంగా రైతుల పక్షాన ఆలోచించాలని ఆయన కోరారు. అంతేకాకుండా అన్నదాతలకు అండగా అన్నగా ఎల్లప్పుడూ మీకోసం పోరాటం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కులగణననిర్వహిస్తున్న ఎన్యూమరేటర్ యం అఖిల్

వాంకిడి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న కుల గణన కార్యక్రమం లో భాగంగా వాంకిడి మండలం లోని ఖమన గ్రమంలో కుల గనను లో పొందుపరిచిన 56 అంశాలు కాగా ప్రతి అంశాన్ని కుల కుశంగా పరిశీలించి



వివరాలు సేకరిస్తున్నారు,
సొంత ఇల్లు ఉన్నవాళ్లతోపాటు అద్దె ఇండ్లలో ఉంటున్న వారి వివరాలను కూడా ఈ కులగణనలో చేర్చుకోవడం జరుగుతుంది, ఈ కార్యక్రమము ఈనెల 21 వరకు కొనసాగుతుందని ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి వివరాలను అడిగి ప్రొఫారంలో పొందుపరచి ప్రభుత్వానికి అందజేస్తామని ఈ సందర్భంగా నర్మదా బస్తివాసులను ఉద్దేశిస్తూ అన్నారు, ప్రజలు కూడా పూర్తి వివరాలను దాచకుండా నిజం చెప్పాలని ఒకవేళ చిరచెర ఆస్తులు ఏవైనా ఉండి వాటిని ఈ కులగనన సర్వేలో పొందుపరచకపోతే వారికే నష్టం జరుగుతుందని తెలియజేశారు, ఈ సర్వే వల్ల ప్రజలకే మేలు జరుగుతుందని ఆ మేలును ప్రజలంతా ఉపయోగించుకోవాలని వివరించారు,ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు నాగోసే సదు,సతయ్య, గణపతి, మాయ,నీల, కమల, యస్వంత్ రావు గంగు బాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## నూతన బుద్దే రవీందర్ సి ఐ కు సన్మానం

వాంకిడి నవంబర్ 09 ( ప్రజా జ్యోతి ):
కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ నూతన సి ఐ గా బాధ్యతలు స్వీకరించిన సి



ఐ బుద్దే రవీందర్ శనివారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం సి.పి.ఐ ఎం ఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి, గోగుల తిరుపతి కమిటీ సభ్యుడు అనిల్ పాల్గొన్నారు.

## మిర్చి పంటకు కొమ్మ తెగులు ఆందోళనలో రైతులు

నవంబర్ 9 ముధోల్ (ప్రజాజ్యోతి):
లోకేశ్వరం మండల కేంద్రంలో ని పలు గ్రామాల్లో మిర్చి పంటను వేశారు. ఈ



సంవత్సరం మిర్చి పంటకు క్వింటాల్ కు ధర రూ.15,000 నుంచి రూ.20000 వరకు ఉన్న కూడా పంటలు అంతంత మాత్రంగానే ఉన్నాయి.ఎక్కడ చూసిన పిచికారీ చేసిన ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట సాగులో చేసిన కష్టమంత వృధా అయిందని రైతులు వాపోయారు.

## పత్తి కొనుగోళ్లు నిలిపివేత

ముధోల్, నవంబర్ 9 (ప్రజాజ్యోతి):
కుబీర్ లోని సీసీఐ పత్తి కొనుగోళ్లు జగవని మార్కెట్ కమిటీ కార్యదర్శి గంగన్న





తెలిపారు. రెండో శనివారం,ఆదివారం కావడంతో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పత్తి కొనుగోళ్లు విరామం ఇస్తున్నామని పేర్కొన్నారు. తిరిగి సోమవారం కొనుగోళ్లు జరుగుతాయి, రైతులు సహకరించలని కోరారు.

## 106 ఏళ్లు పూర్తి చేసుకున్న కాగడ హారతి

నవంబర్ 9 ముధోల్ (ప్రజాజ్యోతి):
నిర్మల్ జిల్లాలోని తానూర్ మండల కేంద్రం లోని విఠలేశ్వర ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆధ్యాత్మిక కార్యక్రమలు కొనసాగుతున్నయి. ఈ సంవత్సరానికి కాగడ హారతి 106 సంవత్సరాలు పూర్తి చేసుకున్నట్లు ఆలయ పూజారి తెలిపారు.మొదటి సారిగా ఈ హారతి కార్యక్రమం1918లో ప్రారంభించడం జరిగింది అన్నారు. కార్తీక మాసం ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో మహిళలు మంగళహారతులతో తరలి వచ్చి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు.ఈ ఆలయ విశిష్టత చల గొప్పది అని మా గ్రామానికి ఆ విఠలేశ్వరుని ఆశీర్వాదం వల్ల తమ గ్రామం లో ఎటువంటి సమస్యలు లేకుండా పచ్చని పడి పంటలతో తనూరు గ్రామం పచ్చగా ఉండగా గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారు అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.





## ప్రతి పోలింగ్ బూత్ లోను ఓటర్ల జాబితా ప్రదర్శించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రూరల్, నవంబర్ 09(ప్రజా జ్యోతి):
ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025 లో భాగంగా శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపైన్ డేస్ లో ప్రతి పోలింగ్ బూత్ లోను ఓటర్ల జాబితా




తప్పకుండా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లాకేంద్రంలోని మర్రికుంటలోని 179, బండారు నగర్ లోని 153, 155, 156, ఇందిరా నగరలోని 117 పోలింగ్ బూత్ లను కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ బూత్ లలో ఓటర్ జాబితాలను తప్పక ప్రదర్శించాలని బీఎల్ఓలను ఆదేశించారు. ఓటర్ జాబితాలో డబల్ ఓట్లు ఉంటే వాటిని ఫారం - 7 ద్వారా తొలగించాలని, మార్పులు ఏమైనా ఉంటే ఫారం - 8 ద్వారా చేయాలని సూచించారు. 1-1-2025 నాటికి 18 ఏళ్ళు నిండిన యువత ఎవరైనా కొత్తగా ఓటర్ గా నమోదు చేసుకోవలనుకుంటే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచని, ఇందుకోసం బీఎల్ఓ లు ఇపుడు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా ఓటర్లు మరణించిన పక్షంలో వారిని జాబితా నుంచి తొలగించాలని సూచించారు. బీఎల్ఓ అప్లికేషన్ ద్వారా సవరణలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్,బీఎల్ఓ లు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రూరల్, నవంబర్ 09(ప్రజా జ్యోతి):
సమగ్ర ఇంటింటి కుటుంబ సభ్యులు సర్వేలో భాగంగా సర్వే చేయడానికి వచ్చే




సిబ్బందికి అవసరమైన వివరాలతో ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. శనివారం సమగ్ర కుటుంబ సర్వే కీలక దశ నేటి నుంచి మొదలు కానున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సమగ్ర కుటుంబ సర్వేను కలెక్టర్లు మానిటర్ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. తప్పులు లేకుండా సర్వేను ముందుకు తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేయడానికి వచ్చే సిబ్బందికి అవసరమైన వివరాలతో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, సిబ్బందికి వివరాలు చెప్పాలన్నారు. ఇప్పటికే హౌస్ లిస్టింగ్ పూర్తి అయిందని, ఇక సర్వేలో ఎలాంటి పొరపాట్లు, తప్పులు లేకుండా వివరాలు సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్యూమరేటర్లకు ఎలాంటి అనుమానాలు ఉన్నా సూపర్వైసర్లతో సమన్వయము చేసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 1392 ఎన్యుమరేటర్ బ్లాక్ లలో, ఎన్యుమరేటర్లు కుటుంబ వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, ప్లానింగ్ శాఖ అధికారులు భూపాల్ రెడ్డి, ఖగవాన్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, తహసీల్దార్లు రమేష్ రెడ్డి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రూరల్, నవంబర్ 09(ప్రజా జ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో





కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం వనపర్తి మున్సిపాలిటీ లోని ఇందిరా కాలనీ,రామ్ నగర్ కాలనీలలో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్లు వివరాలు సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపాలిటీ లోని మొత్తం 170 ఈబీలలో సర్వే మొదలు పెట్టాలని సూచించారు. 14 మంది సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్లకు పర్యవేక్షణ చేయాలన్నారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ పూర్ణ చంద్ర, ఆర్డివో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్లును, ఎన్యూమరేటర్లును అభినందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

### మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములౌతున్నారని అభినందన

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్09:
సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే ప్రక్రియపై క్యాంపు కార్యాలయం నుండి సీఎస్ శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి.కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి.కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి.సర్వే ప్రక్రియను యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నది.వీడియో కాన్ఫెరెన్స్ కు జిల్లా కలెక్టర్ విసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల



సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళు తున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా




ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఇతరతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్ లో మొత్తం అంశాలున్నాయని ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. జిల్లాలో 1,55,999 ఇండ్లు ఉన్నాయని, సర్వే టీంలు 1300,ఏనుమిరేటర్స్,130 మంది సూపర్వైజర్లు ఉన్నారు అని తెలిపారు. టీచర్లు మధ్యాహ్నం ఒక్కటే నుండి నిర్వహిస్తారని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటలకు రిపోర్ట్ పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు 295 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉన్నారని తెలిపారు. డిఇఓ అందుబాటులో ఉంటారని అవసరమైన చోట ప్రైవేట్ ఆపరేటర్లను తీసుకున్నట్లు తెలిపారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే కు ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని,ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ బెంషాఆలం, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల, నవంబర్ 09(ప్రజాజ్యోతి ప్రతినిధి):
జనవరి ఒకటి 2025 నాటికి18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.శనివారం ఇటిక్యాల మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఫారం 6 ద్వారా ఓటర్ నమోదు,ఫారం 7 ద్వారా అభ్యంతరాలు,ఫారం 8 ద్వారా అడ్రస్ మార్పు ల గురించి బిఎల్ఓ ను అడిగి ఎన్ని నమోదు అయ్యాయని తెలుసుకున్నారు. ఓటరుగా నమోదు చేసుకోవడానికి మరో అవకాశం ఉందని ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో ఓటరు చెక్ చేసుకుని బి ఎల్ ఓ దగ్గర ఓటరుగా పేరు లేకుంటే నమోదు చేసుకోవాలన్నారు. ఫారం 6, 7, 8 బిఎల్ఓ దగ్గర అందుబాటులో ఉంటాయని తెలిపారు.18 సంవత్సరాల నిండిన వారు రెండు కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,నివాస,వయస్సు, ధ్రువీకరణ పత్రం తీసుకొని రావాలన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పోలింగ్ స్టేషన్లు 27, 28,29 పరిశీలించి మరుగుదొడ్డి ర్యాంపులు తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు.ఒకటి జనవరి 2025



నాటికి 18 సంవత్సరాల నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,డిపిఓ శ్యాంసుందర్, తహసీల్దార్ నరేందర్,ఎంపీడీవో ఎండి అజర్ ముయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో బాలుడు మృతి

నాగర్ కర్నూల్, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):
ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో బాలుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.తాడూరు మండల పరిధిలోని ఆయతోలు గ్రామానికి చెందిన ఎల్లా గౌడ్ కుమారుడు నిశాంత్ గౌడ్ మూడవ తరగతి చదువుతున్నాడు.శనివారం సెలవు దినం కావడంతో ఇంటిలోనే ఉన్న బాలుడు విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు తండ్రి ఎల్లాగౌడ్ తెలిపాడు.ఒక్కగానొక్క కొడుకు మరణించడంతో కుటుంబంలో విషాద ఛాయలు అమలుకున్నాయి.



## పాలెంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు

నాగర్ కర్నూల్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి):
బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన అలవేల్మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని





కార్తీక పౌర్ణమి శనివారం నాడు సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధానార్చకులు కొరవి రామానుజాచార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 31 దంపతులచే నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేద మంత్రోచరనాలు మధ్య వ్రతాలను నిర్వహించడం జరిగిందని, అనంతరం భక్తులకు స్వామివారికి నివేదించిన తీర్థ ప్రసాదాలను వితరణ చేశారని,వ్రతాలలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీ బాలాజీ అన్న ప్రసాద కమిటీ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేసి చేసినట్లు ఆయన తెలిపారు.కార్తీక మాసంలో ప్రతిరోజుఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ సిహెచ్ రంగారావు, అర్చకులు కొరవి జయంతి, శుక్లా,చక్రపాణి, ఆలయ సిబ్బంది ఆర్.శివకుమార్, బాబయ్య, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

## తప్పులు లేకుండా సమగ్ర సర్వే నిర్వహించాలి

### - మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్లు

### - సర్వేను ఆకస్మిక తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ జాన్ సుధాకర్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 09 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి



సమగ్ర సర్వేను ఏమంటుంది ఏన్యూమరేటర్స్ తప్పులు లేకుండా నిర్వహించాలని మఖ్తల్ మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్లు తెలిపారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని మూడవ వార్డులో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే ను మఖ్తల్ స్పెషల్ ఆఫీసర్ జాన్ సుధాకర్ మఖ్తల్ మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్యూమరేటర్స్ కొనసాగుతున్న ఇంటింటి సర్వేలో ఫామ్స్ నింపే సమయంలో తప్పులు లేకుండా రాయాలని అలాగే ప్రజలు కూడా సర్వింగ్ నిర్వహించే సిబ్బందికి వాస్త వాలలు ఉన్నవి ఉన్నట్టు చెప్పి సర్వేలో రాయించు కోవాలని సూచించారు. సర్వే నిర్వహించే సిబ్బందికి ఏమైనా అనుమానాలు ఉంటే మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ లో అడిగి తెలుసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్యూ మరేటర్ బి.దీప తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపూర్ ప్రధాన రహదారికి మరమ్మతులు చేయండి

### వెంటనే మరమ్మతులు చేయాలని ప్రయాణికుల డిమాండ్

### ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

నారాయణపేట, నవంబర్ 09(ప్రజాజ్యోతి):
నారాయణపేట జిల్లా మద్దూరు మండలం నుండి రహదారిని డబల్ రోడ్డు చేయాలని కోరారు. ఈ రోడ్డు మార్గంలో విద్యార్థులు ప్రజలు ఎక్కువగా ప్రయాణికులు





ఖాజీపూర్ మీదుగా కానుకుర్తి కర్ణాటక వెళ్లే ప్రధాన రహదారి మూలమలుపులతోపాటు ఈమధ్య కాలంలో వర్షాలు పడడంతో రోడ్డు ఇరువైపులా చెట్లు పెరగడంతో ఒక వాహనం పోతుంటే ఇంకో వెవాహనానికి దారి లేనట్టుగా తయారైంది. అలాగే మూలములుపుల దగ్గర ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలకు దారితీస్తున్నాయి. అలాగే కర్ణాటకకు వెళ్లాలంటే అతి తక్కువ కిలోమీటర్లో కూడిన ఈ తిరుగుతూ ఉంటారు. కాబట్టి వెంటనే డబల్ రోడ్డు చేపట్టి తక్షణమే ఆ చెట్లను ఇరువైపులా తీయించి ప్రమాదాలు జరగకుండా కాపాడాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన తెలియజేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అశోక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అలీ ఖాజీపూర్, గ్రామ యువ నాయకుడు సాయిలు, లాలప్ప, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ బంగ్లాకు హౌస్ హోల్డ్ స్టిక్కర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్09:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి



సర్వే లో భాగంగా చేస్తున్న హౌస్ హోల్డ్ స్టిక్కరింగ్ శనివారం నారాయణ ఎట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారిక బంగ్లా కు ఆ బ్లాక్ ఎన్యుమరేటర్ వేశారు. సర్వేకు వచ్చిన సిబ్బంది కలెక్టర్ బంగ్లాకు స్టిక్కర్ వేయగా, ఈ సందర్భంగా హౌస్ హోల్డ్ స్టిక్కరింగ్, సర్వే ఎలా కొనసాగు తుందని కలెక్టర్ ఆ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు నమోదు చేసుకోవాలి

* తాసిల్దార్ సత్యనారాయణ



**శాయంపేట నవంబర్ 9 ప్రజా జ్యోతి :** 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు నమోదు చేసుకోవాలని తహసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కొత్త ఓటర్ నమోదు మరియు ఓటర్ సవరణ( స్పెషల్ క్యాంప్ అండ్ డే) శనివారం, ఆదివారం జరిగే కార్యక్రమంలో భాగంగా మండలంలోని,42 పోలింగ్ కేంద్రాలు ఉండగా 15 కేంద్రాలను సందర్శించి బి ఎల్ ఓ లకు కొన్ని సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూపర్ వెజర్స్ అన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఫాం 6,7,8 అనగా కొత్తగా 18 సం.రాలు నిండిన వారికి, పెరు మార్పూ, మరియు తొలిగింపులు మొదలగు ఫారమ్స్ ను పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. స్పెషల్ క్యాంపెండే సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో బిఎల్వోలు శని ఆదివారాలు అందుబాటులో ఉంటారని జనవరి ఒకటో తారీకు 2025 వరకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ లిస్టులో ఓటర్ నమోదై ఉండి ఏవైనా తప్పులు ఉన్నట్లయితే 8 ఫాం ద్వారా సవరణ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఆర్ ఐ రమేష్ , సీనియర్ అసిస్టెంట్ అచ్చారావు, జూనియర్ అసిస్టెంట్ శైలజ, బి ఎల్ వోలు వంగేటి సత్యం, సదయ్య, రత్నమాల, శ్వేత, రాజు, తులసి, మోహన్, తదితర బీఎల్వోలు పాల్గొన్నారు.

## వయనాడులో మండల కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**భీమదేవరపల్లి నవంబర్ 9 ప్రజా జ్యోతి** కేరళ రాష్ట్రంలో మండల కాంగ్రెస్ నాయకుల కాంగ్రెస్ ప్రచారం జోరుగా కొనసాగుతుంది. మండల శాఖ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు వయనాడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి ప్రియాంక గాంధీ పోటీ చేస్తున్న కారణంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ వారం రోజులుగా వయనాడులో కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఎటువంటి అభివృద్ధి పనులు చేస్తుందో అదే విధంగా కాంగ్రెస్ అధినేత్రి గెలిస్తే ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాడుగుల హెప్రజ, నరేందర్. మీసా మహేష్ తఖిల్ పాషా. సురేష్. సదానందం.కిషోర్. శ్రావణ్. రాజు.హరికృష్ణ.ప్రకాష్. శారద, స్వప్న. మంజుల గుడి కందుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూక్య రమేష్‌ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి, నవంబర్ 9, ప్రజా జ్యోతి.** స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం,పానీష్ తండా (కొత్త తండా )గ్రామంలో భూక్యా రమేష్,ఆనారోగ్యతో బాధపడుతూ హాస్పిటల్లో చికిత్స తీసుకుని ఇంటి వర్ధ విశ్రాంతి తీసుకుంటుండగా, వారి ఇంటికి వెళ్లి రామర్శించి,యోగక్షేమాలు అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యే నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు పరమేష్ నాయకులు భాష, సంగులాల్, అండా, రవి, భోజ్యా, చెంద్రు, మోహన్, బాధ్య పాల్గొన్నారు.

## నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ



**రాయపర్తి, నవంబర్ 9, ప్రజా జ్యోతి.** కాంగ్రెస్ పార్టీ ని వీడి బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన ఎస్. ఆర్ .ఆర్అది నేత శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ఎస్.అర్.అర్. ఫౌండేషన్ చైర్మన్ పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఎర్రవల్లి కే.సీ.ఆర్ వ్యవసాయ క్షేత్రంలో శనివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ సమక్షంలో, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన కే.సీ.ఆర్.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్, సంతోష్ ,రాయపర్తి మండల బి.ఆర్.ఎస్ ప్రధాన కార్యదర్శి పూస మధు, గాంధీ నాయక్, ఎలమంచ శ్రీనివాసరెడ్డి స్థానిక నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జోనల్ గేమ్స్ విజయవంతం చేయాలి

* అన్ని శాఖల అధికారులు సహకరించాలి
* ప్రారంభోత్సవానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి
* భద్రాద్రి జోనల్ జడ్వో స్వరూప



**మరిపెడ,నవంబరు09(ప్రజా జ్యోతి):** భద్రాద్రి 4వ జోన్ సోషల్ వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరు జిల్లాల జోనల్ గేమ్స్ ను విజయవంతం చేయాలని భద్రాద్రి జోనల్ జడ్వో స్వరూప కోరారు. శనివారం ఆమె మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో గేమ్స్ నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించారు. అనంతరం స్టోర్స్ కు సంబంధించిన ఏర్పాట్లు,కమీటీలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జోనల్ గేమ్స్ కు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం,వరంగల్,హన్మకొండ ఐదు జిల్లాల్లోని 11 టీజీఎస్ డబ్ల్యూఆర్ గురుకుల పాఠశాలలకు చెందిన 935 బాల, బాలికలు ఈ గేమ్స్ లో పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడాకారులు, వారితో పాటు వచ్చిన స్టాఫ్ కు వసతులు కల్పించేందుకు ఐదు జిల్లాల్లోని గురుకుల పాఠశాలలకు చెందిన భోధన సిబ్బందితో కూడిన 15 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ గేమ్స్ మూడు విభాగాల్లో అండర్ -14,అండర్ -17,అండర్ -19 జరుగుతాయని, ఇండోర్, ఔట్ డోర్, అథ్లెటిక్ క్రీడలు నిర్వహించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.గేమ్స్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్,సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి అలుగు వర్షిణి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ దయాకర్,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, భోధనా సిబ్బంది పి శ్రీనివాసరావు, వి రవి,వెంకటేశ్వరరావు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేకు సహకరించాలి



– కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి

**మరిపెడ్,నవంబరు09(ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు అన్ని వర్గాల వారు సహకరిచాలని కాంగ్రెస్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమగ్ర సర్వేతో సకల జనులకు మేలు జరుగుతుందని,పేద బడుగు బలహీన వర్గాలకు తోడ్పాటు నందించేందకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామాల్లో ఎన్యూమరేటర్లు నమోదుకు వచ్చిన సమయంలో కాంగ్రెస్ శ్రేణులు వారికి అన్ని విధాల సహకరించాన్నారు. అధికారులతో ఎప్పటికప్పడు సమన్వయం చేసుకుంటు గ్రామాల్లో ఉన్న ప్రజలతో పాటుగా,పట్టణాలకు వలస వెళ్లిన వారి సమగ్ర కుటుంబ సర్వే వివరాలు కూడా ఎన్యుమరేటర్లకు అందించే విధంగా కృషి చేయాలన్నారు. అదే విధంగా అధికారులు సైతం సర్వేనుపకడ్బంధీగానిర్వహించాలన్నారు. సర్వే వివరాలతో రాష్ట్ర వ్యాప్తంగా నిజమైన అర్హులకు లబ్ధిచేకూరనుందని, నియోజకవర్గంలో పేదలకు చేయూతనిచ్చేందు ప్రజా నేత, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీను,కాంగ్రెస్ నాయకులు తేజావత్ నెహ్రు,తేజావత్ భరత్,భూక్య వెంకన్న, గండి వీరభద్రం,గండి బుచ్చిమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 18 లోగా పదవతరగతి పరీక్షల ఫీజు చెల్లించాలి

డి. ఇ .ఓ రాజేందర్



**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, నవంబర్ 9.** మార్చి-2025 లో జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్ / సప్లమెంటరీ విద్యార్థులు ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 18వ తేదీ లోగా పరీక్షల ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తెలిపారు. రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబరు 2వ తేదీ వరకు, రూ. 200 ఆలస్య రుసుముతో డిసెంబర్ 12 వ తేదీ వరకు, రూ.500 ఆలస్యరుసుముతో డిసెంబరు 21వ తేదీ వరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించవలెనని వారు తెలిపారు. పరీక్షల ఫీజు రూ.125గా నిర్ణయించామన్నారు. ఒకేషనల్ విద్యార్థులు రెగ్యులర్ పరీక్ష ఫీజు తో పాటు 60 రూపాయలు అధనంగా కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు పట్టణాల్లో కుటుంబ వార్షిక ఆదా యం రూ.24 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.20 వేల లోపు ఉన్నట్లయితే తహసిల్దార్ గారు ఇచ్చిన ఆదాయ ధ్రువపత్రం సమర్పిస్తే పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు సంబంధిత www.bse. telangana.gov.in వెబ్సైట్ను సందర్శించి 10వ తరగతి పాఠశాల కోడ్ ద్వారా లాగిన్ అయి ఆన్లైన్లో విద్యార్థుల వివరాలను నమోదు చేయగలరని ఈ వివరాలను, నమోదు చేయుటకు నవంబర్ 11వ తేదీ నుండి వెబ్సైట్ అందుబాటులో ఉంటుంది అని అన్నారు. పది పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా సుమారు 3526 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి చల్లా ఉమ సుధీర్ రెడ్డి విరాళం



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, నవంబర్ 09 ( ప్రజాజ్యోతి ) :-** మండలంలోని తాటికొండ గ్రామంలో గత మూడు రోజుల నుండి తాటికొండ ముదిరాజ్ సంఘం నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి, గుడి నిర్మాణానికి తాటికొండ వాస్తవ్యులు గ్రామ మాజీ సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి శనివారం ముదిరాజ్ సంఘానికి తమ వంతు సాయంగా 2 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్బంగా వారు చల్లా ఉమ సుధీర్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారిని ముదిరాజ్ సంఘం తరపున శాలువాతో సత్కరించి వారికి పెద్దమ్మ తల్లి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతున్ని కోరారు .ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గుడి చైర్మన్ పండుగ నర్సయ్య, కుల సంఘం పెద్ద మనిషి నీల వెంకట్ నర్సు, సాయిరెడ్డి బాలరాజు, సాయిరెడ్డి యాకయ్య, చొక్కం రాములు, నారబోయిన వెంకటయ్య, రొయ్యల కనకయ్య, మావురపు రవి,తదితరులు పాల్గొన్నారు.

## నాంచారమ్మ గుడిని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి



– తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామానుజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల పొలాల మధ్య ఉన్న నాంచారమ్మ గుడిని వెంటనే మరమ్మతులు చేయాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు అన్నారు.శనివారం వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామంలో శిథిల వ్యవస్థలో ఉన్న శివలింగాలను ఆయన పరిశీలించారు.అనంతరం లోకిని రాజు మాట్లాడుతూ..800 ఏండ్ల క్రితం నాంచారమ్మ పంచ కూట ఆలయాన్ని రామానుజాపూర్ గ్రామ పరిధిలోని పొలాల మధ్య గుడిని నిర్మించారు.ఆ గుడికి రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు,రైతులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసేవారని,ఆ గుడి అక్కడ నుండి గుడిని తీసేసి శిల్పాలను ఎక్కడెక్కడ పడేశారని అన్నారు.వెంటనే ఆ శిల్పాలను తీసుకువచ్చి తిరిగి ఈ ప్రాంతంలోనే గుడిని నిర్మించాలని అన్నారు.మా ఆరాధ్య దైవమైన నాంచారమ్మ దేవాలయాన్ని ఆప్రాంతంలో ఎరుకల కులస్తులు అంగరంగ వైభవంగా గత ఎనిమిదేళ్ళ నుండి జాతర నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కేతిరి సుభాష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్, ములుగు జిల్లా కోశాధికారి పాలకుర్తి సురేష్,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దుగాయల బాపు,రాము,కాళేశ్వరం శ్రీరాములు, పోషాలు తదితరులు ఉన్నారు.

## విప్ డా. రాంచంద్రునాయక్ కు కృతజ్ఞుడను

– కాంగ్రెస్ నాయకుడు భూక్య వెంకన్న



**మరిపెడ,నవంబరు09(ప్రజా జ్యోతి)** ఎన్నో ఏళ్లుగా పార్టీలో ఉంటూ సేవలందించి తన కుటుంబాన్ని గుర్తించి మార్కెట్ కమిటీలో చోటు కల్పించిన కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ కు కృతజ్ఞుడిగా ఉంటానని కాంగ్రెస్ నాయకుడు భూక్య వెంకన్న అన్నారు. శనివారం మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మరిపెడ అతిథిగృహంలో వెంకన్న జన్మదిన వేడుకలు ఏర్పాటు చేయగా ఆయన కేక్ కట్ చేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ వేడుకలో ముఖ్యఅతిథిలుగా హాజరైనా మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాయకులు,కార్యకర్తలు వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు. జన్మదిన వేడుకలు కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి కోలాహలంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీను, సూరబోయిన ఉప్పలయ్య, కాంగ్రెస్ నాయకులు భూక్య కృష్ణా, తేజావత్ నెహ్రు,తేజావత్ భరత్, భూక్య వెంకన్న, గండి వీరభద్రం, గండి బుచ్చిమల్లు, మద్దోజు మురళి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాష్పంగు రవికాంత్, జేసీబీ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ హెచ్.ఎం మల్లయ్య మృతి



**కేసముద్రం, నవంబర్ 09(ప్రజాజ్యోతి):** కేసముద్రం మండల కేంద్రంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ పూజారి మల్లయ్య (70) అనారోగ్యంతో శనివారం రాత్రి మరణించారు. పూజారి మల్లయ్య పార్థివదేహనికి మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగడ సానుభూతి తెలిపారు. కేసముద్రం స్టేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల మురళి, బనిశెట్టి వెంకటేష్, పెద్దగోని రవి, శేఖర్, సట్ల అజయ్ తదితరులు ఉన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాధుల, గాలి కుంటు వ్యాధుల నివారణ. టీకాల కార్యక్రమం

**రాయపర్తి, నవంబర్ 9 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం కోలన్ పల్లి గోపాల మిత్ర పరిధిలోని బురహాన్ పల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ మరియు పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, మరియు గాలికుంటు వ్యాధుల నివారణ టీకాలు నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంనకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదు డలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా గోపాల మిత్రులు ప్రభుత్వ వైద్యశాల వద్ద కూడా అందుబాటులో ఉన్నాయి.ఈ యొక్క గొప్ప అవకాశాన్ని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ వి . శ్రుతి పి .వి. సి రాయపర్తి , ఈ యొక్క శిబిరానికి వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 89 పశువులు రాగా 13 ఎదకు రాని 18 దూడలకు నట్టల నివారణ మందులు 11 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. శిబిరంలో ,తొర్రూరు ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ అనిల్ ఎల్.ఎస్. ఏ వెంకటయ్య, గోపాల మిత్రులు బానోత్ రమేష్, చెవ్వల రమేష్ కపిల్ ,గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఆదర్శ వ్యక్తి , విశ్రాంత ఉపాధ్యాయుడు పూజరి మల్లయ్య మృతి

* సామాజిక, నైతిక విలువలే ఆభరణాలుగా జీవించిన వ్యక్తి
* టీపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ సంతాపం.

**కేసముద్రం, నవంబర్ 09(ప్రజాజ్యోతి):** గత ఐదు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న పూజారి మల్లయ్య గారు శుక్రవారం రాత్రి మృతి చెందాడని, ఆయన మృతి పట్ల టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ తీవ్ర విచారాన్ని , సంతాపాన్ని వ్యక్తం చేస్తుందని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటిస్తున్నామని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ అన్నారు. పూజారి వెంకటమ్మ- రామయ్య దంపతులకు జేష్ట సంతానంగా జన్మించిన మల్లయ్య తన చిన్న వయసులోనే కుటుంబ బరువు బాధ్యతలను భుజాన ఎత్తుకొని కష్టాలలో ఉన్న కుటుంబాన్ని ఎంతో తెలివిగా అంచలంచలుగా అభివృద్ధి పదం వైపు నడిపి తన ఐదుగురి తమ్ముళ్ళకి ఆదర్శంగా నిలిచాడని, తన వ్యవహార శైలితో, తన మాటకారితనంతో, మృదు స్వభావంతో ఆ గ్రామంలోని ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించాడని ఆయన ప్రశంసించారు.సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించి ఇక్కడ కూడా తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా ఉండేలా అంకితభావంతో పని చేస్తూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దారని, కేసముద్రం మండలంలో ఎమ్మార్పీగా కూడా సేవలు అందించి ఎన్నో పాఠశాలల అభివృద్ధికి కృషి చేశాడని , స్కూల్ అసిస్టెంట్గా పదోన్నతి పొంది అనంతరం పదవి వివరణ పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, సభ్యులు చీకటి వెంకట్రాంనరసయ్య, మోహన్ కృష్ణ ,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ నాయకులు

**రాయపర్తి, నవంబర్ 9, ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి,ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం సూర్య తండా గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మునవత్ విజయ్ కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాజు నాయక్,పార్టీ ముఖ్య నాయకులు చిన్నల రాజబాబు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వనభోజన మహోత్సవం ఏర్పాట్లు పరిశీలించిన కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు

**కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం కోదాడ వనభోజన మహోత్సవాలకు తరలిరావాలి**

**నేడు ద్వారకుంట సమీపంలోని ఎర్నేని వెంకటరత్నం బాబు మామిడి తోటలో వనభోజన మహోత్సవ ఏర్పాట్లు పూర్తి**

**కోదాడ నియోజకవర్గం, మేళ్లచెరువు మండలం కమ్మ కుటుంబ సభ్యులకు ఆహ్వానం**

కోదాడ టౌన్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి): కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేడు ఆదివారం నిర్వహిస్తున్న కార్తీకమాస వనభోజన మహోత్సవాలకు కోదాడ నియోజకవర్గ మేళ్లచెరువు మండల గ్రామాల కమ్మ కుటుంబ సభ్యులు తరలిరావాలని కాకతీయ కమ్మ



సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు పిలుపునిచ్చారు శనివారం కోదాడ మండలం ద్వారకుంట సమీపంలోని ఎర్నేని వెంకటరత్నం బాబు మామిడి తోటలో వనభోజన మహోత్సవ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు ప్రతీకగా ఉన్న కార్తీక మాసంలో వనభోజన మహోత్సవంలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు అందరూ పొందాలని కోరారు పూజా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. లోక కళ్యాణం కోసం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని జరిగే వనభోజనం మహోత్సవం లో కమ్మ సహోదరులు ఐక్యంగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లజాల శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, లైటింగ్ ప్రసాద్, దండ వీరభద్రం పలువురు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించడం లేదని కామాటీల ధర్నా

**విధులు బహిష్కరించి ఆందోళనకు దిగిన కోదాడ మున్సిపాలిటీ కామాటీలు**

**ఆరు నెలలుగా కాంట్రాక్టర్ జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన**

కోదాడ టౌన్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి): ఆరు నెలలుగా మున్సిపల్ కాంట్రాక్టర్ జీతాలు చెల్లించకపోవడంతో ఆవేదన



చెందిన కోదాడ మున్సిపల్ కామాటీలు శనివారం విధులు బహిష్కరించి కార్యాలయం ముందు నిరసనకు దిగారు. విధులను బహిష్కరించి జీతాలు చెల్లించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కామాటీల సంఘం నాయకులు మాట్లాడుతూ ఆరు నెలలుగా జీతాలు లేకపోవడంతో కార్మికులు పూట గడవని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కామాటీలను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామాటీలు, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

మిర్యాలగూడ, నవంబర్ 09,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలం గూడూరు లో పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని



శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ధైద సంజీవరెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసం యొక్క విశిష్టతను తెలియజేశారు. కార్తీక మాసంలో శివకేశవుల ఆరాధనకు ఎంతో పవిత్రమైనది అన్నారు. భక్తుల కోరికలు ఈడేర్చేందుకు వారు భూలోకానికి వస్తారని, హిందూ బంధువులకు ఈ మాసం ఎంతో పవిత్రమైందని అన్నారు. సత్యనారాయణ స్వామి వ్రతాన్ని దేవాలయం లో చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా 50 జంటలు వ్రతం లో పాల్గొన్నారు. వారికి వారి కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాల లతో, పాడి పంటలతో విలసిల్లుతారని అన్నారు. అనంతరం ఆలయ పూజారులు పూజలో పాల్గొన్న వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ రంగారెడ్డి. భాస్కర్ రెడ్డి,నూకల జగదీశ్వర్ రెడ్డి, చెన్నూరు గిరిధర్ రావు, బొంగరాల మట్టయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చొద్దు: ఏవో

నడిగూడెం, నవంబర్ 9, ప్రజాజ్యోతి: రైతులు వానాకాలం వరి పంట కోతలు పూర్తికాగానే చాలా మంది రైతులు వరి కొయ్యలను కాల్చుతున్నారని ఈ విధానంతో నష్టం జరిగే అవకాశం ఉందని ఏవో దేవప్రసాద్ తెలిపారు. భూమిలో కోట్ల సంఖ్యలో బ్యాక్టీరియా ఉంటుందని ఈ బ్యాక్టీరియా ఎల్లపుడూ భూమిని సజీవంగా ఉంచుతుందన్నారు. వరి కొయ్యలను కాల్చితే వేడిమితో బ్యాక్టీరియా చనిపోయి భూమి నిర్జీవం అయ్యి కాలుష్యం వెలువడటంతో పంటలు పండవని అన్నారు.



# విద్యార్థులు గొప్ప లక్ష్యంతో ముందుకు సాగాలి

**అందుకు జిల్లా కలెక్టర్ ను ఆదర్శంగా తీసుకోవాలి**

**ఎంజియూని ఓయు కు దీటుగా మార్చడమే లక్ష్యం**

**ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హాస్టల్ లు**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ఎం జి యు లో 37.95 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అకడమిక్ భవనం, వసతి గృహం, సిసి రహదారుల పనులకు శంకుస్థాపన**

**పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు ఆదేశం**

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో సుమారు 37.95 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అకడమిక్ భవనం,విద్యార్థినిల వసతి గృహం, అంతర్గత సిసి రహదారుల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పనులన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఇందుకు ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని



ముందుకెళ్లాలని అన్నారు. నల్గొండ జిల్లా కలెక్టర్ మహిళ అని ఆమెను స్ఫూర్తిగా తీసుకొని చదవాలని, అమ్మాయిలకు పిలుపునిచ్చారు. అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. యూనివర్సిటీలో జిమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలకు దీటుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇసుకున్నదని, ఇటీవల కాలంలో అన్ని కులాల విద్యార్థులకు ఒకే దగ్గర ఉండే విధంగా 150 నుండి200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హాస్టల్లు కట్టిస్తున్నామని ,ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున వీటిని నిర్మిస్తున్నట్లు తెలిపారు.

**నైపుణ్యాల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసేందుకు కృషి..**

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఐటీ శాఖ సహకారంతో, మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నైపుణ్యాల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసేందుకు దృష్టి సారిస్తానని తెలిపారు. అలాగే యూనివర్సిటీ విద్యార్థినిలను దృష్టిలో ఉంచుకొని ప్రతివారం ఒక గైనకాలజిస్ట్ ను, జనరల్ ఫిజిషియన్ ను యూనివర్సిటీకి పంపించడం జరుగుతుందని చెప్పారు. అమ్మాయిలు బాగా చదువుకోవాలని, ప్రస్తుతం ప్రపంచాన్ని మహిళలు నడిపిస్తున్నారని తెలిపారు.



యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఖాజా అల్తాఫ్ హుసేన్ మాట్లాడుతూ 254 ఎకరాలలో విస్తరించి ఉన్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో కొత్త అకాడమిక్ భవనాలతో పాటు, సైన్స్ భవనం అవసరం ఉందని, అంతేకాక బీఈడీ, లా, నైపుణ్యాల అభివృద్ధి సంస్థ వంటి కోర్సులు, వాటికి వసతులు కావాలని, ఇందుకోసం మొత్తం 350 కోట్ల రూపాయల ప్రతిపాదనలను రూపొందించడం జరిగిందని, వాటిని మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రవికుమార్, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ తదితరులు హాజరయ్యారు.

## ప్రజలు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలి

.ఎన్యుమరేటర్లు ఇచ్చిన బుక్ లెట్ ను పూర్తిగా పూరించాలి

.సర్వే అనంతరం వివరాలు డిజిటలైజేషన్ చేస్తాం

.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

.జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాలలో పర్యటన

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సమగ్ర కుటుంబ సర్వే కు సంబంధించిన వివరాల పై ఎవరు ఎలాంటి ఓటిపి పంపించడం జరిగదని,అలాగే లింకులు సైతం పంపరని, అందువల్ల ప్రజలు లింకులు, ఓటీపీకి సంబంధించి





సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం నుండి ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదు కార్యక్రమంలో భాగంగా ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీ, హైదర్ ఖాన్ గూడా కాలనీలలో పర్యటించి ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వేను పర్యవేక్షించారు. ముందుగా శ్రీనగర్ కాలనీకి వెళ్లి అక్కడ ఎన్యుమరేటర్ తో పాటు గృహ యజమానితో వివరాల నమోదును పరిశీలించారు. సర్వే ఎందుకోసం నిర్వహిస్తున్నారని గృహ యజమానిని అడిగారు. అనంతరం హైదర్ ఖాన్ గూడ వెళ్లి అక్కడ జరుగుతున్న సర్వే ను పరిశీలించారు. ఈ సర్వే వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదని, సర్వే సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అందువల్ల సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని ఆమె కోరారు. సర్వే ఫారంలో తప్పులు లేకుండా ప్రభుత్వం సరఫరా చేసిన బుక్లెట్ సహకారంతో అన్ని కాలమ్స్ జాగ్రత్తగా పూరించాలని ఆమె ఎన్యుమరేటర్లకు సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా బలవంతంగా ఎవరు వివరాలు కోరడం లేదని, అందువల్లప్రజలు స్వచ్ఛందంగా పూర్తి వివరాలను సమర్పించాలని ఆమె చెప్పారు. ఎలాంటి భయాందోళనలు, సందేహాలు పెట్టుకోవద్దన్నారు. పూర్తి స్థాయిలో సర్వే వివరాలను డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని,సర్వే ఫారాలు భద్రతలో ప్రభుత్వ ఆధీనంలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అలాగే కుటుంబ యజమానులు సమగ్ర సర్వే కుటుంబ ఫారం పై పూర్తి సంతకం చేయాల్సిన అవసరం లేదని, కేవలం పొడి సంతకం చేసినా సరిపోతుందని స్పష్టతనిచ్చారు. ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

**40 వేల కుటుంబాల సర్వే పూర్తి...**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర కుటుంబ సర్వే రెండో దశలో భాగంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శనివారం నుండి కుటుంబ సర్వే ప్రారంభమైంది. జిల్లాలో 3832 మంది ఎన్యుమరేటర్లను నియమించారు. ఒక్కొక్క ఎన్యుమరేటర్ 10 కుటుంబాల చొప్పున సర్వే చేయగా జిల్లా వ్యాప్తంగా మొత్తం మొదటి రోజు సుమారు 40 వేల కుటుంబాలకు సర్వేను పూర్తి చేసినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే చారిత్రాక కార్యక్రమం

నల్లగొండ జిల్లాలో 503411 ఇండ్ల గుర్తింపు

ఇంక్రిప్షన్ కోడ్ తో వివరాలన్నీ గోప్యం

మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఇండ్ల జాబితాను పూర్తి చేయడం జరిగిందని, శనివారం నుండి కుటుంబ వివరాల సేకరణను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే పై శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధులు సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణకు 3970 ఎన్యుమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేశామని, ఇందులో గ్రామీణ ప్రాంతంలో 3131, పట్టణ ప్రాంతంలో 839 ఎన్యుమరేషన్ బ్లాక్లు ఉన్నాయని చెప్పారు.

3832 మంది ఎన్యుమరేటర్లు,386 మంది సూపర్వైజర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5 లక్షల 3411 ఇండ్లను గుర్తించడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే చారిత్రక కార్యక్రమామని, భవిష్యత్తులో సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సేకరించిన డేటా వివిధ కార్యక్రమాలను సవ్యంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. సర్వే కోసం ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు ఆధార్, ధరణి, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని, దీని వల్ల ఎలాంటి ఇబ్బంది లేదని, సమగ్ర కుటుంబ సర్వే సమాచారం అంతటిని గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికి ఈ సమాచారాన్ని ఇవ్వడం జరగదని, అలాగే ప్రశ్నల ద్వారా సేకరించిన వివరాలను జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందని, అన్ని వివరాలు డేటా ఎంట్రీ నమోదు చేసి భద్రపరుస్తామని తెలిపారు. ఇందుకు మండల, మున్సిపల్ స్థాయిలలో అందుబాటులో ఉన్న సుమారు 2,835 డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించామని, అవసరమైతే మరి కొంతమందిని గుర్తిస్తామని చెప్పారు. ఎన్యుమరేటర్లు దగ్గరుండి డేటా ఎంట్రీ చేయిస్తారని చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలకు ఇంక్రిప్షన్ కోడ్ ఉంటుందని, అందువల్ల ఈ వివరాలన్నీ ఆటోమేటిగగా గోప్యంగా ఉంటాయన్నారు. సర్వేకు సంబంధించి ప్రజలను ప్రభుత్వం ఇలాంటి ఓటిపి చెప్పమని అడగడం, లేదా లింకు పంపించడం వంటివి ప్రభుత్వం తరఫున చేయదని, బ్యాంక్,ఆధార్ నంబర్ల వల్ల ఎలాంటి దుర్వినియోగం కాదని స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు సూక్ష్మస్థాయిలో పనికి వస్తాయని, అన్ని రెసిడెన్షియల్ ఆవాసాలలో వీటిని సేకరించడం జరుగుతుందని, శాస్త్రయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అందరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశానికి సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, ఆర్డిఓ అశోక్ రెడ్డి, సిపిఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, తదితరులు హాజరయ్యారు.

## అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి...వంటిపై నగలు మాయం

**నగల కోసం గుర్తు తెలియని దుండగులు హత్య చేశారంటూ ఫిర్యాదు**

**ఘటన స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి , నిందితుల కోసం రెండు బృందాల ఏర్పాటు**

మిర్యాలగూడ, నవంబర్ 09,( ప్రజాజ్యోతి ): వేములపల్లి మండలం మంగాపురంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు ఆలకుంట్ల లక్ష్మమ్మ (75 ) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి వెలుగు చూసింది. వృద్ధురాలి ఒంటిపై ఉన్న నగలు మాయం కావడం తో నగల కోసం గుర్తు తెలియని దుండగులు ఈ దారుణానికి పాల్పడ్డారంటూ కుమారుడు వేములపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న మిర్యాలగూడ డివిస్పీ కే. రాజశేఖర్ రాజు రూరల్ సీఐ కె వీరబాబు తో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను వెల్లడిస్తూ వృద్ధురాలు అయిన లక్ష్మమ్మ పెద్ద కుమారుడు ఆలకుంట్ల దుర్గయ్య ఇంట్లోనే ఉంటుందని, రోజువారీగా కుమారుడు కోడలు పనులకు ఉదయం వెళ్ళిపోయారు. తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా తన తల్లి విగతజీవిగా పడి ఉండటం, ఆమె ఒంటిపై ఉండాల్సిన చెవి దిద్దులు, మాటీలు, నల్లపూసల గొలుసు మాయం కావటం, చెవి దిద్దులు బలవంతంగా గుంజి వేయడంతో చెవులు గాయాలు కావడంతో గుర్తుతెలియని దుండగులు నగల కోసం తన తల్లిని హత్య చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడని డిఎస్పి తెలిపారు. అతని ఫిర్యాదు పై దర్యాప్తు చేపట్టి నల్గొండ నుంచి క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ ను పిలిపించి వివరాలు సేకరించగా ఇంటిగేటు సమీపంలో మాటి ఒకటి పడి ఉండటం గుర్తించినట్లు తెలిపారు. నిందితుల ఆచూకీ కోసం సమీపంలోని సిసి ఫుటేజీ పరిశీలించి వివరాలు సేకరిస్తున్నామని, ఈ కేసు దర్యాప్తును చాలెంజ్ గా తీసుకొని రూరల్ సిఐ వీరబాబు ఆధ్వర్యంలో ఒక బృందాన్ని, నల్గొండ సిసిఎస్ పోలీసుల ఆధ్వర్యంలో మరో బృందాన్ని ఏర్పాటుచేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. మృతురాలు ఒంటిపై ఎలాంటి గాయాలు లేకపోవడంతో, పోస్టుమార్టం అనంతరం వైద్యుల రిపోర్ట్ అందిన తర్వాత మరణానికి కారణాలు స్పష్టంగా తెలుస్తాయని అన్నారు. పట్టపగలు జరిగిన ఈ దారుణంలో బయట వారి పనా,తెలిసిన వారి పనా అనేది త్వరలోనే కనిపెడతామని డిఎస్పి రాజశేఖర్ రాజు తెలిపారు.






## సిపిఎం నల్గొండ జిల్లా మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ

మిర్యాలగూడ, నవంబర్ 09,( ప్రజాజ్యోతి ): సిపిఎం నల్గొండ జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడలో సీపీఎం నల్గొండ జిల్లా 21 వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహా సభలకు జిల్లాలోని 33 మండలాలు, 8 మున్సిపాలిటి నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. డిసెంబర్ రెండో




తేదీన మహా ప్రజాప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు . నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసే శ్రీశైలం సొరంగ మార్గం, డిండి ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించకపోవడం వల్ల పనులు నత్త నడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సొరంగ మార్గం ఇంకా 10 కిలోమీటర్లు మిగిలే ఉందని,ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాలేదని అన్నారు . ఈ ప్రాజెక్టుల పూర్తి కోసం సిపిఎం నిరంతరం ఆందోళన చేస్తుందని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎడమ కాలువతోపాటు డిస్ట్రిబ్యూటర్లు, లిఫ్టుల మరమ్మతులు చేయుటకు మూసి ప్రాజెక్టులో పూడిక తీసి కుడి, ఎడమ కాలువల రిపేరు, ఆధునీకరణకు నిధులు కేటాయించాలన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేస్తామని చెప్పారు. మిర్యాలగూడలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, ఆయూబ్, నాయకులు కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, మాతంగి సోమయ్య, మహమ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం లారీ బోల్తా



బాన్సువాడ, ఆర్ సి నవంబర్ 9(ప్రజాజ్యోతి ) మండలంలోని బుడిమి సహకార సంఘం పరిధిలోని మోగులాన్ పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో లోడ్ చేసిన లారీ శుక్రవారం రాత్రి రైస్ మిల్లుకు తరలిస్తుండగా సోమేశ్వర్ శివారులో బోల్తా కొట్టింది. మూలమలుపు కావడంతో డ్రైవర్ జాగ్రత్తగా నడపడంతో లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఎస్ | 8712686112 |
| ఎమ్‌టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్బి కంట్రోల్ అండ్‌డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# సమగ్ర కుటుంబ కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలి

### ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**బోధన్ రూరల్ ప్రజా జ్యోతి నవంబర్ 08 :-** సమగ్ర కుటుంబ కుల గణన సర్వేకు ప్రజలందరూ సహకరించాలని బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి కోరారు.శనివారం బోధన్ మండలం అమ్దా పూర్ గ్రామంలో జరుగుతున్న సర్వేను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు.సామాజి క,ఆర్థిక,విద్యా,ఉపాథి, రాజకీయ కుల గణన సర్వే వివరాలు సేకరిస్తున్న ఎన్యుమారెటర్లకు, సూపర్ వైసర్లకు ప్రజలు సహకరించాలన్నారు.అ మ్దా పూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితిని తహసీల్దార్ విఠల్ కు అడిగితెలుసుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయని,కొన్ని మరమ్మత్తులు చేపట్టాలని తహసీల్దార్ ఎమ్మెల్యేకు తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి 20 రోజుల్లో మరమ్మత్తులను చేపట్టి నిరుపేద కుటుంబాల లబ్ధిదారుల జాబితాను వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. పార్టీలకతీతంగా నిరుపేద కుటుంబానికి చెందిన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు.సర్వే పూర్తి అయిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రజల కోసమే ప్రజా పాలన ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వాల వల్ల నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతపడిందని ఆయన పేర్కొన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ తెరిపిస్తామని హామీ ఇచ్చారు. రైతులు చెరుకు పండించడానికి ముందుకు రావాలని ఆయన అన్నారు. రుణమాఫీ కానీ రైతులకు ప్రభుత్వం త్వరలోనే రుణమాఫీ వారి ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. రైతులు అధైర్యపడవద్దని ధైర్యాన్ని ఇచ్చారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను వడ్డీతో సహా ప్రతినెల కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని అందువల్లే ఆలస్యం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే కేసీఆర్ నిరుద్యోగులందరికీ ఇంటికో ఉద్యోగం ఇస్తానని మాట ఇచ్చి 10 సంవత్సరాలలో నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడని ప్రశ్నించారు ? కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిరుద్యోగులకు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిందని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్,బిజెపి ప్రభుత్వాలు గత10 సంవత్సరాలు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ధీమా వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు గ్రూప్ వన్ పరీక్ష రాయకుండా బిఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారని అన్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లు కరెంటు ఫ్రీ, గ్యాస్ సబ్సిడీ ఇస్తూ ఆరోగ్యశ్రీ పథకానికి 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచిందన్నారు. రైతులు బీరకాయ పంట సాగు చేసినట్లయితే దాని కంచెకు అయ్యే ఖర్చు ప్రభుత్వం లోను మంజూరు చేసి 50% సబ్సిడీ ఇస్తుందన్నారు.అనంతరం ఊటుపల్లి గ్రామ ఊర చెరువు తూము అలుగు షట్టర్ల మరమ్మత్తులకై గ్రామ కాంగ్రెస్ నాయకుడు టప్పా సాయిలు ఎమ్మెల్యేని కోరగా వెంటనే స్పందించి చరవాణిలో ఇరిగేషన్ డిప్యూటీ తో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఊటుపల్లి రైతులు,గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,మానాల మోహన్ రెడ్డి,పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సంధ్య దామోదర్,బోధన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర రావు,ఎడపల్లి మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు, ఆమ్దా పూర్ మాజీ సొసైటీ చైర్మన్ పోరెడి గంగాధర్,పల్లన్న, నమిళ్ళ పెద్దసాయన్న,జాయరాజు,వెంకటేష్,సాయి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజసేవలో కామారెడ్డి జిల్లా రక్తదాతలు

* హైదరాబాద్ లో అత్యవసరంగా రక్తదానం చేసిన సాయి ప్రణయ్,
* జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు
* బోనగిరి శివకుమార్ముదాం శ్రీధర్ పటేల్



**బిక్కనూర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి):** నేటి సమాజంలో అందరూ బిజీగానే ఉంటారు ఎవ్వరు ఖాళీగా లేరు కానీ మనకు ఎదుటి వాళ్ళకి సహాయం చేసే అవకాశం వచ్చినప్పుడు ఎంత బిజీగా ఉన్నా మన సమయాన్ని వారి కోసం కేటాయించాలి.అప్పుడే మన జీవితానికి సార్ధకత ఉంటుంది అని గట్టిగా నమ్మే వ్యక్తులు కామారెడ్డి రక్తదాతలు అత్యవసరంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో రక్త హీనత తో చికిత్స పొందుతున్న కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలంకాచాపూర్ గ్రామానికి చెందిన మర్రి మల్లేష్ కీ ఏ పాజిటివ్ రక్తంఅవసరం ఉందని వాళ్ళ స్నేహితుడు ముదాం శ్రీధర్ తెలుసుకొని,హైదరాబాద్ లో జాబ్ చేస్తున్న, ఎంతో బిజీగా ఉన్నప్పటికీ 30 కిలోమీటర్లు దూరం ప్రయాణం చేసి రక్తదానానికి ముందుకు వచ్చిన మన కామారెడ్డి యువకుడు సాయిప్రణయ్ హుటాహుటిన వచ్చి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా అత్యవసరంగారక్తదానం చేసిన రక్తదాతను కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితినిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేలుఅభినందించారు.

# పెన్షన్ పెంపు హామీని వెంటనే అమలు చేయాలి




**బోధన్,రూరల్ ప్రజా జ్యోతి నవంబర్ 08 :-** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా వికలాంగులకు 6 వేల పెన్షన్ ను వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి యేశాల గంగాధర్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని టిటిడి కల్యాణమండపంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎన్పిఆర్డి సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఎన్పిఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ 10 వేలుపెంచాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ 6వేలకు పెంచుతామని హామీ ఇచ్చి ఎందుకు పెంచడం లేదన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆసరా లబ్ధిదారులను మోసం చేస్తుందని విమర్శించారు.పెన్షన్ పెంపుతో పాటు ఇతర హామీల అమలు కోసం డిసెంబర్ నెలలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని హేచ్చరించారు.దేశంలో 15 శాతం మంది వికలాంగులున్నారని అన్నారు.వికలాంగులకు సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలం చెందుతున్నారని అన్నారు.2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం , 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్,నేషనల్ పాలసీ,నేషనల్ ట్రస్ట్ వంటి చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయాని అన్నారు.2015లో కేంద్రం ప్రభుత్వం యాక్సెసాబుల్ ఇండియా క్యాంపెయిన్ను ప్రారంభం చేసిందని, 2018 నాటికి ప్రభుత్వ కార్యాలయలు అవరోధ రహితంగా మారుస్తామని చెప్పిన కేంద్రం 2024 నాటికి కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేస్తూ పార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. చత్తీస్గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేస్తున్నారని,దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు .కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటిని భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు.వికలాంగుల క్రీడాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసీ ప్రకటించాలన్నారు.వైకల్య ధ్రువీకరణ పత్రం పొందేందుకు 2016 పిఆర్డి చట్టానికి సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ను రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల విద్యా అభివృద్ధి కోసం ప్రత్యేక విద్యా పాలసీ ఏర్పాటు చేయాలనికోరారు.సామాజిక గ్రామీణ పరిశోదనా సంస్థ 2014లో నివేదిక ప్రకారం 44 శాతం మంది పిల్లలు అభ్యాసన కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు.హెల్త్ వరల్డ్ నివేదిక ప్రకారం 78శాతం మంది అటిస్టిక్ పిల్లలు మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు.వికలాంగుల విద్యా పర్యవేక్షణ కోసం ప్రత్యేక నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలని లెప్రసీ వ్యాధి నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.రైల్వేని ప్రయివేట్ పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని,వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలోవికలాంగులకు జాబ్ కార్డ్స్ ఇచ్చి,200రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు.

NPRD రాష్ట్ర ఉపాధ్యక్షులు యం బస్వారాజు పాటిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖలో సమస్యలు పేరుకుపోతున్నాయని అన్నారు. 33 జిల్లాలో ఇంచార్జి అధికారులతో వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు .వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా, శిశు సంక్షేమ శాఖ నుండి వేరు చేస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చిందని దాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖలో అవసరమైన స్టాఫ్ ను నియమించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ఎన్పిఆర్డి నిజా మాబాద్ జిల్లా అధ్యక్షులు గైని రాములు,కామారెడ్డి జిల్లా కార్యదర్శి డి సాయిలు,రాష్ట్ర కమిటీ సభ్యులు పి.కవిత,బి సంగప్ప,ఉమ్మడి జిల్లా నాయకులు రాం పటేల్, నజీర్ ,కృష్ణ,ఇ.గంగారాంగోపాల్,సంగీత,రాకేష్ వర్మ, లక్ష్మి, భాను, గంగబోయి, సాయమ్మ, సాయిలు, లకన్ సింగ్, సురేష్,నారాయణ, సంగ్రామ్,సాగర్ బాయి, దత్తు,కృష్ణలతో పాటు వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**బాన్సువాడ,ఆర్ సి, నవంబర్ (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులకు పూర్తిగా ఉచితంగా చెరువులలో చేప పిల్లలను పునరుత్పత్తికై వదిలి మచ్చ సంపద సృష్టించి మత్స్యకారుల జీవితాలను, ఆనందమయం చేసే దిశగా అడుగులు వేస్తుందని, అధ్యక్షుడు గాదె సత్యనారాయణఅన్నారు .బీర్కూర్ గ్రామ భజన్ చెరువులో 100% సబ్సిడీపై చేప పిల్లలను పంపిణీ చేసే కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మత్స్య,, సహకార సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గాదె సత్యనారాయణ, బీర్కూర్ గ్రామ మత్స్యకారులు, చెరువులో చేపలు జార విడిచి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులకు చేస్తున్న కృషికి వారు తమ కృతజ్ఞత తెలియజేసినారు.

ఇట్టి కార్యక్రమానికి బీర్కూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఐసీసీ మాజీ సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ సెక్రెటరీ అబ్దుల్ హైమద్ , మాజీ మచ్చ సహకార సంఘం జిల్లా అధ్యక్షులు నర్రా సాయిలు , బీర్కూరు మండల మాల మహానాడు అధ్యక్షులు నల్లచెరువు మొగులయ్య , బీర్కూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నాగరాజు, సెక్రటరీ మాజీ పోతుల వెంకటేశం , బీర్కూరు గ్రామ మత్స్య సహకార సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములై మత్స్యకార మిత్రులకు భవిష్యత్తు బంగారు మయం కావాలని, మున్ముందు మత్స్యకారుల శ్రేయస్సుకు ఎన్నో ఫలాలు ప్రభుత్వం నుం చి అందేలా చూస్తామని అన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

**రామారెడ్డి నవంబర్ 9 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోనిరెడ్డిపేట గ్రామానికి చెందిన బొల్లారం ఎల్లయ్య శుక్రవారం బావిలో స్నానాలకి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృత్తి చెందినాడు. శనివారం ఉదయం 10 గంటలకు నీటిపై మృతుడు కనిపించాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు కలరు, భార్య బొల్లరపు కవిత ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ లచ్చిరాం ఎఫ్ఐఆర్ నమోదు చేసి



దర్యాప్తు చేస్తున్నారు.





## కాంగ్రెస్ మహిళా కమిటీ ఎన్నిక

**తాడ్వాయి నవంబర్ 9(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు మండలం సంగోజివాడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షురాలు అరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఇస్తున్నటువంటి పథకాలను గురించి వివరించడం జరిగింది అని తెలిపారు. అనంతరం ఆమెకు గ్రామ మహిళలు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండలం మహిళా అధ్యక్షురాలు ఎన్డీగే బాలంబాయి , ఉపాధ్యక్షురాలు జంగం మమత, మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గైని శివాజీ, యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు, రాఘవేందర్ గౌడ్, గ్రామ అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వే పేరుతో మోసపూరిత కార్యకలాపాలు

* అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక

**రాజంపేట, నవంబర్ 9 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం ప్రజల మేలు కోసమే పటిష్ఠంగా నిర్వహించబడుతోంది. అయితే, ఈ సర్వేను అపనమ్మకం గా భావించి, సైబర్ నేరగాళ్లు దీన్ని ఓ అవకాశంగా తీసుకొని మోసాలకు పాల్పడుతున్నారని రాజంపేట ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. ఈ సర్వే సందర్భంలో ఎవరు ఇంటికి వచ్చినా, ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ వంటి వ్యక్తిగత వివరాలను వెల్లడించవద్దని ఆయన హెచ్చరించారు. అలాగే, ఫోన్ నంబర్, ఓటీపీ వంటి సున్నితమైన సమాచారాన్ని ఎప్పటికీ పంచుకోవద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు సర్వే పేరుతో ఇంటికి వచ్చినప్పుడు వారి వివరాలను పోలీస్ స్టేషన్‌కి తెలపాలని పుష్పరాజ్, సూచించారు. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండవచ్చని పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రాజంపేటలో కుటుంబ సర్వే పరిశీలించిన తహసిల్దార్ అనిల్ కుమార్



**రాజంపేట, నవంబర్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను రాజంపేట మండల తహసిల్దార్ అనిల్ కుమార్ , సందర్శించి, సర్వే ప్రగతిని పరిశీలించారు. ఆయన మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని సర్వే ప్రక్రియను స్వయంగా పరిశీలిస్తూ, ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, సర్వే పకడ్బందీగా, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబ యజమాని అందించిన సమాచారం ఆధారంగా, ప్రతి కుటుంబ వివరాలను సర్వేలో సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. ప్రతి కుటుంబ సర్వే పూర్తయిన వెంటనే ఆ ఇంటి గోడపై సర్వే గుర్తుగా స్టిక్కర్ అతికించాలని తహసిల్దార్ అనిల్ కుమార్ సూచించారు. ప్రజలు సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించి, తమ కుటుంబానికి సంబంధించిన వివరాలను స్పష్టంగా అందించాలని కోరారు.

## సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేసిన అధికారులు

**రెంజల్ నవంబర్ 09(ప్రజాజ్యోతి ):** రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే లో భాగంగా శనివారం రోజున రెంజల్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలో సమగ్ర కుటుంబ సర్వేను గ్రామ సూపరవైజర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లకు కుటుంబ సభ్యుల వివరాలు పక్కడ్ బందిగా సేకరించాలని అలాగే ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికించారా లేదా చూసి ఎన్యూమరేటర్లకు సర్వేలో భాగంగా పలు అంశాలు సూచించారు. ఈ కార్యక్రమం లోసూపర్వాయిజర్ ముని నాయక్ పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ, ఎన్యూమరేటర్ సాయితేజ, అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం



**జగదేవపూర్: నవంబర్ 09(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సమగ్ర కుటుంబ సర్వే శనివారం జగదేవపూర్ మండల వ్యాప్తంగా ప్రారంభమైంది. మండలంలోని 29 గ్రామాల్లో సర్వేను ప్రారంభించినట్లు ఎంపీడీవో యాదగిరి తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో10. 492 వేల కుటుంబాలు ఉన్నట్లు వివరించారు. 29 గ్రామాల్లో 77 మంది ఎన్నుమరేషన్లు, 8 మంది సూపర్ వైజర్ లు పనిచేస్తున్నట్లు చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వే కొచ్చిన ప్రతి ఒక్కరికి కుటుంబ సభ్యులు సహకరించాలని అన్ని వివరాలు చెప్పాలని సూచించారు. సర్వేను సక్రమంగా చేపట్టాలని సిబ్బందికి ప్రత్యేకంగా సూచించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను సూపర్ వైజర్ లు పరిశీలించారు.

## ఖబడ్దార్.. సాకి ఆనంద్

* స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పూటకో పార్టీ 37వ వార్డు ప్రజలని మోసం చేశావు
* బీఆర్ఎస్ పార్టీ 37 వ వార్డు నాయకులు సాయిప్రేమ్ సామల్ల



**సిద్దిపేట ప్రజాజ్యోతి:** సిద్దిపేట పట్టణ కేంద్రంలోని 37 వ వార్డులో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ 37 వ వార్డు నాయకులు సామల్ల సాయిప్రేమ్ మాట్లాడుతూ 37వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు సాకి ఆనంద్ స్వార్థ రాజకీయాల కోసం పూటకు పార్టీ మారి వార్డు ప్రజలను మోసం చేశారన్నారు. పూటకో పార్టీ మారే సాకి ఆనంద్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ను విమర్శించే అర్హత లేదన్నారు. గతంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు ఇచ్చిన మాట ప్రకారం సాకి ఆనంద్ కుటుంబ సభ్యులను కౌన్సిలర్ గా గెలిపిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో అర్హులకు అందకుండా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. సంక్షేమ పథకాలలో అర్హులకు కాకుండా కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించారన్నారు. ఖబద్దర్ మైనంపల్లి అంటూ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాటలతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మద్దెల నర్సింలు, గ్యాదరి సందీప్, సమాల్ల గణేష్, ఎర్ర రజనీకాంత్ సోషల్ మీడియా ఇంచార్జ్ బత్తుల ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మెస్ చార్జులు పెంపుపై హర్షం



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జులను పెంచుతు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడంతో సిద్దిపేట తెలంగాణ మైనారిటీ గురుకులం విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గురుకుల ఉపాధ్యాయులలతో కలిసి విజయసంకేతం చూపేట్టారు..

## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలి

* గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి



**జగదేవపూర్:నవంబర్ 09(ప్రజాజ్యోతి)** ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించి మద్దతు ధర పొందాలని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని మాందాపూర్, వట్టిపల్లి గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే ముందు ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని చెప్పారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ గా 500 రూపాయలను ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు యశ్వంత్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, పైతర నరసింహారెడ్డి, బిక్షపతి, అంజయ్య, రాజేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, శ్రీపతి రవి, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఇంటింటా సర్వేలో పాల్గొన్న అధికారులు



**చిన్నకోడూర్, నవంబర్ 9(ప్రజాజ్యోతి):** అపోహాలకు తావు లేదు పుకార్లకు నమ్మకండి సర్వేకు వచ్చిన వారికి పూర్తి వివరాలు అందించండి ప్రభుత్వం నిర్ణయిస్తున్న సమగ్ర ఇంటింటి కీ కుటుంబ సర్వే దేశ చరిత్రలో తీరుస్తాయంగా నిలిచి పోయింది. శనివారం మండల పరిధి రామునిపట్ల గ్రామం లోని ఈ సందర్భంగా తాసిల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల అంశాల ప్రతిపాదికంగా 75 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను సేకరించడం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకు సర్వ దోహదపడుతుందని స్పష్టం చేశారు. సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి. కుటుంబ సభ్యులు తమ వివరాలు తెలుపుతే రేషన్ కార్డు ఆరోగ్యసి కార్డు పింఛన్లు పోతాయి అని అపోహాలు విడాలని కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. సమాజంలోని ఏ వర్గం వారు ఏ స్థాయిలో ఉన్న రత్న విషయంతెలుసుకుంటున్నమన్నారు. వివరాల ఆధారంగ రాబోయే రోజులలో ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టినపెట్టేందుకువీలుంటుందన్నారు దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడంతోనే పాటు ఇతర రాష్ట్రాలకుఆదర్శంగానిలవబోతుందన్నారు.ఇంటింటిసర్వేకుఅందరూ సహకరించాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంప్రతి ష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇంటింటికీ కుటుంబ సర్వే ఆవేదన దేశం లోనే ఇది ప్రధమణి ఈ సర్వేలో తీర్చుకున్న వివరాలు రాష్ట్ర ప్రభుత్వానికి సరియైన వాళ్లకు కూడా స్థానికంగా ఉన్న నాయకులకు సహకారం అందించి సర్వేలో పాల్గొనే విధంగా చూడాలని సర్వేలో రాష్ట్రంలోఉన్నప్రతిఒక్కరికి విద్యావైద్యసమాధికఆర్థికరాజకీయ ఉపాధిఅవకాశాలకుమెరుగుపడతాయని వివిధ ప్రజాసంఘాల కుల సంఘాల మేధావుల విద్యావంతుల వివిధ రాజకీయ పార్టీ నాయకుల ప్రతిఒక్కరుసర్వేకుసహకరించాలని అన్నారు.ఈకార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖఅధ్యక్షులు బొల్లం సతీష్ కుమార్,ఎంపీడీవో ,ఎంపీఎం, పంచాయత్ కార్యదర్శి, పాల్గొన్నారు.

## కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

**రాయపోల్ నవంబర్ 9** ప్రజాజ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన సామాజిక కుల గణన సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు.శనివారంనాడు ఆయన మిరుదొడ్డి లో విలేఖరులతో మాట్లాడుతూ సామాజిక,ఆర్థిక ,రాజకీయ ,విద్య ఉపాధి తదితర తమ వాస్తబ పరిస్థితులను సర్వే లో నమోదు చెసుకొవాలన్నారు.సర్వే ను సద్వినియోగం చేసుకొవాలన్నారు.దేశం లో ఒబిసి ల జనాభా లెక్కలు 1931 తర్వాత ఈ కులగణన ద్వారా వెల్లడవుతాయన్నా రు.ఈ సర్వే ద్వారా ఎస్సి,ఎస్టీ బిసి అన్ని కులాల జనాభా లెక్కలు బయటపడుతాయన్నారు.కుల వివక్షకు గురవుతున్న దళితులు కుల వివక్ష, దేవాలయం లోకి ప్రవేశ నిరాకరణ, దాడుల వివరాలను సర్వే లో చెప్పాలని కొరారు.భూమి లేని కుటుంబాలు,ఉపాధి లేని యువత నిరుద్యోగం సర్వే లో వెల్లడించాలన్నారు.సామాజిక సర్వే ను డిబిఎఫ్ స్వాగతిస్తున్నదని, సర్వే సామాజిక న్యాయానికి నాంది పలుకతుందన్నారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,జిల్లా నాయకులు పి.కిరణ్,లింగం తదితరులు లు పాల్గొన్నారు. మిరుదొడ్డి మండలం చెప్యాల గ్రామానికి చెందిన దళిత ఉద్యమ నాయకుడు ముత్యాల భూపాల్ ను డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పరామర్శించారు.భూపాల్ తండ్రి ముత్యాల చిన్న బాలయ్య అనారోగ్యం తో మరణించారు. శనివారంనాడు జరిగిన అంతక్రియలలో శంకర్,వివిధ సంఘాల నాయకులు వేణు,కిరణ్ తదితరులు పాల్గొని బాలయ్య కు నివాళులు అర్పించి,కుటుంబానికి సంతాపం ప్రకటించారు.

## గోపాలమిత్ర సేవలను పాడి రైతులు ఉపయోగించుకోవాలి



**రేగోడ్ నవంబర్ 09 (ప్రజాజ్యోతి)రేగోడు:** గ్రామీణ పాడి రైతులు ఎప్పుడూ అందుబాటులో ఉండే గోపాలమిత్ర సేవలను ఉపయోగించుకోవాలని గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంఘం పశుసంవర్ధక శాఖ సహకారంతో గర్భకోష వ్యాధి నివారణ చికిత్సల శిబిరాన్ని రేగోడు మండల పరిధి లోని దోసపల్లి గ్రామంలో పశువైద్యాధికారి డాక్టర్ వీరేశం ప్రారంభించారు.డాక్టర్ వీరేశం మాట్లాడుతూ పాడి పశువులకు గర్భకోశ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే పశువుల ఎద లక్షణాలు గుర్తించి చుడి కట్టే విధంగా చూడాలని, లేగా దూడల్లో నటల నివారణ మందులు తాగించడం వల్ల లేగా దూడలు ఎదుగుతాయని వివరించారు. గోపాల మిత్రుల ద్వారా ఏద సూది వేయించడం వలన మేలు జాతి దూడలు జన్మిస్తాయని తెలియజేశారు. అనంతరం గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పశుగణభివృద్ధి తో నూతన సాంకేతికను తక్కువ ఖర్చుతో రైతు ముంగిట చేర్చి 90% మేలు జాతి ఆడ దూడలు పుట్టించి పాడి రైతుల ఆదాయం పెంచడానికి తక్కువ సమయంలో గ్రామాలు మేలు జాతి పశువుల అభివృద్ధి చేయడం లింగ నిర్ధారణ వీరి నాలిక వినియోగం వలన 90% శాతం కంటే మేలు జాతి ఆడ దూడలు మందలో ఆవు గేద సంఖ్య పెరిగి పోషణ మరో లాభసాటి మారుతుంది. రైతులు గేద జాతిలో ముర్రా ఆవు జాతిలో సాయివాల్య, హెచ్ఎఫ్, జెర్సీ ఉన్నాయి ఒక లింగ నిర్ధారణ వీరణాళిక ధర రూపాయలు 675 సబ్సిడీ 425 రైతు వాటా 250 ఒకే పశువు వరుసగా రెండుసార్లు ఎదలో లింగ నిర్ధారణ కృత్రిమ గర్భదాన చేసినప్పటికీ చూలు కట్టకపోతే రైతుకు రెండుసార్లు చెల్లించిన వాట ధనం రూపాయలు 500 తిరిగి రైతువు అకౌంట్లో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ జమ చేస్తుంది పాడి రైతులు సద్వినియోగపరుచుకోవాలని రైతులకు తెలపడం జరిగింది.ఈ కార్యక్ర మంలో పశువైద్య సిబ్బంది వెటర్నరీ ఆఫీసర్ ధర్మచందర్ గోపాల మిత్రులు హరీష్, భూమయ్య పాల్గొన్నారు.

## రైతులు మేలు జాతి పశు సంపద పెంచాలి



-నాణ్యమైన పాలను అందరు వాడాలి
-మండల పశు వైద్యులు డా.ముస్తాక్ అలీ

**కంగ్టి,నవంబర్ 9 (ప్రజాజ్యోతి )** రైతులు మేలుజాతి పశు సంపద పెంపు కోసం కృషి చేయాలని తద్వారా వారి కుటుంబాలకే కాకుండా సమాజానికి మేలైన పాలను అందించె బాధ్యత మనపై ఉందని కంగ్టి మండల పశు వైద్యాధికారి డా ముస్తాక్ అలి అన్నారు.శనివారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో కంగ్టి మండలం బోర్గి గోపాల మిత్ర పరిధి లోని జీరిగి తండాలో ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన రైతులతో మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నేడు మన పాడి పశువులు తగ్గడం తో మనము రోజు వాడుతున్న ప్యాకెట్ పాలు నా ణ్యవంతం కావని అవి కల్తీ పాలు వాటి వల్ల ఆరోగ్యానికి హాని అని అన్నారు.పాడి రైతులు పశు పెంపకంలో తగిన మేలుకవలు పాటించి మేలు జాతి పాడి పశుసంపద పెంచాలని దీని ద్వారా మేలైన పాడి రావడమే కాకుండా సమాజానికి మంచి పాలను అందించినవారు అవుతారని అన్నారు. రైతుకు పంటతో పాటు పాడి కూడా సహాయ పడుతుంది కాబట్టి రైతులు తమ పశువుల ఏదను సకాలంలో గుర్తించి స్థానిక గోపాల మిత్ర ధ్వారా కృత్రిమ గర్భాధరణ టీకాలు వేయించాలని అన్నారు. ఇప్పుడు ఉన్న దూడలకు సకాలంలో అంతర బావ్య పరాన్న జీవుల నివారణకు మందుల వాడి వాటి పోషణ పై తగు జాగ్రతలు తీయిసుకుంటే నేటికి అవి మంచి పాడి పశువులు అవుతాయి కాబట్టి రైతులు స్థానిక గోపాల మిత్ర సేవలు వినియోగించు కోవాలని అన్నారు. ఈ సందర్బంగా తండాలో 28 పశువులకు సాధారణ చికిత్సలు 8 పశువులకు గర్భస్త పరీక్షలు.3 పశువులకు కృత్రిమ గార్భాదారణ టీకాలు 32 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి, వీఏ సూర్యకాంత్, గోపాల మిత్రలు షేక్ మోహినొద్దీన్, జాదవ్ మోహన్,రాజేందర్,అలీమ్, సుమంత్, పాడి రైతులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలోని శ్రవణ నక్షత్రం ప్రత్యేకం

* కోటి శివలింగాలను పూజించిన ఫలితం కలుగును
* రామకోటి రామరాజు దంపతుల ప్రత్యేక అభిషేకాలు



**రాయపోల్ నవంబర్ 9** ప్రజా జ్యోతి కార్తీకమాసంలో వచ్చే శ్రవణ నక్షత్రంను పురస్కరించుకొని శనివారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద మహాశివునికి రామకోటి రామరాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతు కోటి శివలింగాలను పూజించిన ఫలితం ఈ శ్రవణ నక్షత్రం వల్ల కలుగునన్నారు. ఈ కార్తీకమాసంలో దీపారాధన చాలా శ్రేష్ఠమైనదన్నారు. శివాలయాల్లో, వైష్ణవ దేవాలయాల్లో ప్రతిఒక్కరు దీపాలు వెలిగించి భక్తిలో మునిగిపోయే మాసమే ఈ కార్తీకమాసం అన్నారు.

## వరి ధాన్యాలు రోడ్డుపై ఆరబోస్తే కఠిన చర్యలు

పెద్ద శంకరంపేట్ ఎస్ఐ శంకర్



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** వరి ధాన్యాలు రోడ్లపై అరబోస్తే కఠిన చర్యలు తప్పవని పెద్ద శంకరంపేట్ ఎస్సై శంకర్ అన్నారు. శనివారం నర్సింగ్ రోడ్డు ఉత్తలూరు గ్రామం వద్ద రోడ్లపై వరి ధాన్యాలు ఆరబోసిన రైతులతో మాట్లాడారు. రోడ్లపై ఇరువైపులా వరి ధాన్యాలు పోయడం వల్ల అనేక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని రాత్రివేళలా వరి ధాన్య కుప్పలపై నల్లని టార్ఫ లి న్ కప్పి ఉంచడం చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల రాత్రి ప్రయాణించే ప్రయాణికులకు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రైతులు వరి ధాన్యాలను రోడ్లపై కాకుండా వేరే చోట లేదా పొలంలో నైనా ఆరబోసుకోవాలన్నారు.. ఈ విషయంపై రైతులు ప్రయాణించే ప్రయాణికులకు సహకరించాలని కోరారు. వరి ధాన్యం కుప్పలు వద్ద ప్రమాదాలు జరుగుతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సునీత పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కొల్చారం రైతు దీక్షకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 9** ప్రభుత్వం అధికారంలో కొస్తే రైతులను ఆదుకుంటామని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ ఎద్దేవా చేశారు శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో కొల్చారం మండలంలో తలపెట్టిన రైతు దీక్ష కార్యక్రమానికి రామ గౌడ్ ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామా గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అధికారం రాకముందు అన్ని విధాలు రైతు లను ఆదుకుంటామని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక రైతన్నలను నడిరోడ్డుపై ఈడిచ్చిందని మండిపడ్డారు కెసిఆర్ ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ ను ఆవిర్భవించి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నేత అని కొనియాడారు అలాంటి మహోన్నతమైన వ్యక్తిని ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడడం ఎంతవరకు సమంజసంమన్నారు కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రం సాధించకుంటే రేవంత్ రెడ్డి ఎక్కడ ఉండేవాడని ఎద్దేవా చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రకటించిన అన్ని పథకాలు ప్రజలకు చేరవేశామన్నారు రైతుబంధు రైతు బీమా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ కళ్యాణ లక్ష్మి బీసీ బందు కెసిఆర్ కిట్టు మద్దతు ధర కాలేశ్వరం ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసి రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిచిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు టిఆర్ఎస్ నాయకులకు కేసులు జైలేవి కొత్త కాదని ఉద్యమ పార్టీలో అన్ని చూసి ఈ స్థాయికి వచ్చామన్నారు ప్రజల పక్షాన న్యాయం కోసం పోరాడితే జైలు శిక్షల కైనా రెడీ అని అన్నారు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం, ధాన్యానికి బోనస్ 500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పుడు కేవలం సన్నరకానికి కొలతలు వేసి బోనస్ ఇస్తామనడం విడ్డూరమన్నారు , రైతులకు ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ధర తోపాటు బోనస్ కూడా ఇవ్వాలన్నారు, రెండు లక్షల రుణమాఫీ ఇంకా 60 శాతం మంది రైతులు మిగిలి ఉన్నారని వారికి కూడా రుణమాఫీ పూర్తి చేసి ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజల పక్షాన ప్రజాక్షేత్రంలో పోరాడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,మాజీ సిడిసి చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి మాజీ ఎంపీపీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గుంజర ప్రవీణ్ కుమార్, నాయకులు మహిపాల్ రెడ్డి ఎల్లం, మాణిక్య రెడ్డి, కాంత రావు, శ్యాంసుందర్రావు, నాయికోటి లింగం, నరహరి మైయిబు సత్తయ్య సంగప్ప యాదల్ ,యువ నాయకులు పోల నవీన్ కుమార్, బెస్త అనిల్ కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సారా ప్రతాప్ గౌడ్ ,రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు



## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి

బషీరాబాద్ నవంబర్ 09 ప్రజా జ్యోతి : తాండూర్ మాజీ ఎమ్మెల్యే యం నారాయణ రావు మహరాజ్ వియంకుడు మహబూబ్ నగర్



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్ పి వెంకటేష్ తమ్ముడు నారాయణా పెట్ ఎస్పీ వెంకటేశ్వర్లు కూతురు వికారాబాద్ జిల్లా సబ్ కలెక్టర్ ఉమ హారతి వివాహ వేడుకలలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,జె పి ఎల్ లక్ష్మరెడ్డి గొట్టిగా మహరాజ్ కుటుంబసభ్యులు రమేష్ మహరాజ్, సురేష్ మహరాజ్, వెంకటేష్ మహరాజ్, రాకేష్ మహరాజ్, రోహిత్ మహరాజ్, నవ్య శ్రీ మల్క్ డ్ రాజకీయ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న త్రాగునీరు.. పట్టించుకోని అధికారులు

కుల్కచర్ల, నవంబర్ 9(ప్రజా జ్యోతి) కుల్కచర్ల మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైపు లీకేజీ కావడంతో గత పది రోజులుగా



త్రాగునీరు రోడ్డుపైన వృధాగా పోవడం జరుగుతుంది దీనిపైన స్థానిక అధికారులు ఎవరు స్పందించడం లేదని వాహన దారులకు కాలనీ వాసులకు ఇబ్బంది జరుగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు.

## కర్ణాటక రాష్ట్రంలో రోడ్డు ప్రమాదం

-సహాయక చర్యల్లో పాల్గొన్న కరన్ కోట్ పోలీసులు

-అభినందించిన పోలీసు ఉన్నతాధికారులు

తాండూర్ నవంబర్ 9 ప్రజా జ్యోతి: కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయలకు గురైన క్షతగాత్రులకు వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి నేతృత్వంలో సహాయక చర్యలు






చేపట్టారు. వివరాల్లోకి వెళితే కర్ణాటక రాష్ట్రం కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం వనపర్తికి చెందిన రాఘవ కృష్ణ, సంగీత భార్యాభర్తలు అదేవిదంగా రాఘవేందర్, భాను ప్రసాద్ అనే నలుగురు వ్యక్తులు టీఎస్ 08 ఈపి 2030 గల వాహనంలో ఘన్గాపూర్ వెళ్ళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన బులేరో నంబర్ కేఏ 32 డి 9445 వాహనం ఎదురుదురుగా ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారనే విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్, మల్టీజోన్ ఐజీపీ సత్యనారాయణ ఐపీస్ వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డిఐపీస్ ల ఆదేశానుసారం బాధితులకు సహాయక చర్యలు చేపట్టేందుకు తెలంగాణ పోలీసులు పాల్గొన్నారు. ప్రమాద స్థలానికి చేరుకున్న కరన్ కోట్ పోలీసులు అక్కడి పోలీస్ అధికారులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు మృతి చెందిన వ్యక్తులను బంధువులకు అప్పగించేందుకు సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. దీంతో క్షతగాత్రులకు చెందిన కుటుంబ సభ్యులు బంధువులు తెలంగాణ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధికి నిధులు కేటాయించండి

-జలమండలి ఎండికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు/నవంబర్09(ప్రజాజ్యోతి) పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని భారతీ నగర్, రామచంద్రపురం, పటాన్ చెరు డివిజన్



పరిధిలో జలమండలి ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు 13 కోట్ల 20 లక్షల రూపాయలు నిధులు కేటాయించాలని ఆ శాఖ ఎండి అశోక్ రెడ్డిని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు. బల్దియ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలతో పాటు, పాత కాలనీలలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రణాళికల సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. వీటితోపాటు గతంలో జలమండలికి కేటాయించిన ఆర్ హెచ్ సి ప్రాంతంలో ఆసుపత్రి సేవలు లేనందున స్థానిక అవసరాల కోసం జిహెచ్ఎంసి కి కేటాయించాలని కోరారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మీడియా కు తెలిపారు.

## సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే

- మండలంలోని 37 గ్రామ పంచాయతీలకు 98 ఏన్యుమరేటర్లు
- 13326, ఇండ్లకు స్టిక్కరింగ్ చేసి ఇంట్లో వివరాలు సేకరణ
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపిడిఒ ఎంఏ కరీం

పరిగి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సామాజిక,



ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో భాగంగా పరిగి మండలం లోని గడిసింగాపూర్ గ్రామంలో శనివారం ఇబి. నెం.12, 13 తోపాటు 14 కు సంబంధించిన ఏన్యుమరేటర్లు బ్లాక్ లలో సర్వే జరుగుతున్న విధానాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎంఏ కరీం పరిశీలించారు. మండలంలోని 37 గ్రామ పంచాయతీలకు గాను 98 ఏన్యుమరేటర్లు 13326, ఇండ్లకు స్టిక్కరింగ్ చేసి ఇంట్లో వివరాలను సేకరించారు. సర్వే ఫారం లోని పూర్తి వివరాలను నింపాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అన్నారు. అదేవిధంగా సర్వేకు గ్రామ ప్రజలందరూ అందుబాటులో ఉండి అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. సర్వేను



జాగ్రత్తగా బాధ్యతగా చేయాలని ఏన్యుమరేటర్లు తగు సూచనలు చేశారు. అలాగే ప్రజలందరినీ చైతన్య పరుస్తూ మార్గదర్శకాలను తెలుపుతూ సర్వే కు సంబంధించిన పూర్తి సమాచారం ఇచ్చి సహకరించగలరు అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, యం. గోపాల్, సూపర్వైజర్ కే. శ్రీనివాస్ రెడ్డి, యస్. భ్రమరాంబ, ఇ. విజయ, యం. వెంకట్ ఏన్యుమరేటర్లు, పంచాయతీ సెక్రటరీ వాణిశ్రీ , గ్రామస్తులు జి. వెంకట్ రాములు, అబ్దుల్ నబి, బి. శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తాము

కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

కూకట్ పల్లి, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జై భారత్ నగర్ లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై, అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి అధికారులతో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ జై భారత్ నగర్ కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణలోకి తీసుకుని వారి విజ్ఞప్తి మేరకు శనివారం కాలనీలలో పాదయాత్ర చేపట్టారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళు తున్నామని, సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఏ చిన్న సమస్య తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి



ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ కాలనీ వాసులు కుమార స్వామి, మహేష్, ప్రభాకర్ రావు, సాంబశివరావు, సురేష్, వెంకటేష్, శ్రీనివాస రావు, సరంగా పాణి, కృష్ణ రావు, నర్సయ్య రాఘవేంద్ర రావు, భాస్కర్ రెడ్డి, శ్రీధర్, నాయకులు నిరంజన్ గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకోసం పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) : బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే మాదారం కృష్ణారావు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బేగంపేట డివిజన్ కార్యకర్తలతో స్థానిక కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరితో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాని కార్యకర్తలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బేగంపేట్ డివిజన్ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న నాలాల సమస్యలను వీలైనంత వరకు పరిష్కారం చేశామని, అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సమస్యలను కేసీఆర్ ప్రభుత్వం హయాంలో చేసామన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పైన దృష్టిసారించటంలేదని అన్నారు.కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా వెన్నంటి ఉంటానని ఎవరూ భయభ్రాంతులకు గురికావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్ , ప్రధాన



కార్యదర్శి నరేష్, రాజయ్య , రఘు నాథ్, ప్రవీణ్, మాణిక్యం, సునీత, సాయి, శ్రీను, బాల్ రాజ్, జహంగీర్, జావీద్, లక్ష్మి బాయి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్లు, డ్రైనేజీ పనులను చేపట్టాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీలోని శ్రీలా అపార్ట్మెంట్ వెళ్లే మార్గంలోని డ్రైనేజీ వరద నీరు నిల్చుకోవడం, అదేవిధంగా మలేషియన్ టౌన్షిప్ లోని అధిక వర్షాలు వచ్చినప్పుడు



వర్షం నీరు డ్రైనేజీ నీరు నిలిచిపోవడం వల్ల వర్షాలతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. కాలనీ అసోసియేషన్ల ఫిర్యాదుల మేరకు స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి శ్రీలా అపార్ట్మెంట్ మార్గాన్ని మరియు మలేషియన్ టౌన్షిప్ ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ శ్రీలా అపార్ట్మెంట్ వెళ్లే మార్గాన్ని వర్షపు నీరు, డ్రైనేజీ నీరు వెళ్ళుటకు సంభందించిన సమస్యను స్థలాల యజమానులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని, మలేషియన్ టౌన్షిప్ లోని పలు అపార్ట్మెంట్లో డ్రైనేజీ నీళ్లు నిలిచిపోవడం వల్ల దుర్వాసనలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు కాలనీ వాసులతో సమన్వయం చేసుకొని డ్రైనేజీ నీరు, వర్షపు నీరు వెళ్ళుటకు పరిష్కారం చేయాలని అధికారులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి , మలేషియన్ టౌన్షిప్ అధ్యక్షులు సాయి చౌదరి, కాకర్ల సురేష్ ,ఆదినారాయణ, రాజేష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ పార్ధిబస్తీలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా..

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

బాలానగర్, నవంబర్ 09 (ప్రజా జ్యోతి) : పార్థివాడ బస్తిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి



చేస్తానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని పార్ది బస్తీలో ఏ ఈ రాధాకృష్ణ, స్థానికులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శనివారం పర్యటించారు. డివిజన్ పరిధిలో దాదాపు రోడ్లు, డ్రైనేజ్ పనులు పూర్తయినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బోర్ చెడిపోయిందని, నిరుపయోగంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ను వినియోగంలోకి తేవాలని కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో యువత కొరకు జిమ్ ఏర్పాటు చేసే విషయంలో కమ్యూనిటీ హాల్ ను మరమ్మతులు చేపించడం జరిగింది. కమిటీ హాల్ కాంపౌండ్ వాల్ ఉన్న మట్టి కాంపౌండ్ వాల్ లోపల భాగంలో సిసి వేయించి వేయించడం జరిగిందని, తదనంతరం అతి త్వరలో జిమ్ పరికరాల కొరకు కూడా ఆల్రెడీ బడ్జెట్ రెడీగా ఉందని అన్నారు. కాంట్రాక్టర్ కూడా పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నాడు కాబట్టి అతి త్వరలో జిమ్ సామాను కూడా ఏర్పాటు చేసి పార్ధి బస్తీలోని యువత కొరకు జిమ్ నీ అందుబాటులోకి తీసుకు వస్తామని స్థానికులకు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, జయమ్మ, గణేష్, శోభన్ బాబు, బబ్లు, సురేందర్ నాయుడు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

బొంరాస్ పేట్ నవంబర్ 9 ప్రజా జ్యోతి: బొంరాస్ పేట్ మండల పరిధిలోని తుంకిమెట్ల పంచాయతీ



కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఓటరు కంపైనింగ్ డే కార్యక్రమాన్ని జిల్లా ఆత్మ కలెక్టర్ లింగ్య నాయక్ శనివారం రోజు స్థానికని ఎమ్మార్వో పద్మావతి ఆధ్వర్యంలో సందర్శించారు. అదనపుకలెక్టర్ మాట్లాడుతూ18 సంవత్సరాల నిండిన వాళ్లు ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం రేపు కూడా కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్ఐ సరిత, గ్రామపంచాయతీ సిబ్బంది, ఏఎంసీ మెంబర్ మల్లేష్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి నవంబర్09 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో శివా రెడ్డి పేట్ గ్రామం నందు 133, 134 పోలింగ్ స్టేషన్ లను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అర్హులైన



ప్రతి ఒక్కరూ తప్పక ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటరు లిస్ట్ లో మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో బి ఎల్ ఓ అధికారులు సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు. ఓటర్ గా నమోదుకు శని, ఆదివారాలలో బూత్ స్థాయిలో ప్రత్యేక క్యాంప్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జనవరి 1, 2025 నాటికి 18 సం.లు నిండిన ప్రతి అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకోవడానికి మరో అవకాశం అని,ఓటర్ జాబితా లో తమ పేరు ఉందో ఓటర్ చెక్ చేసుకొని,ఓటర్ గా పే రు లేకుంటే ఫారం 6 ద్వారా పోలింగ్ బూత్ లో ఉన్న బి.ఎల్.ఓ దగ్గర నమోదు చేసుకోవాలని అన్నారు.పోలింగ్ బూత్ లలో బూత్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు .అన్ని పోలింగ్ బూత్ లలో ఫారం 6,7,8,8ఎ దరఖాస్తులు బి.ఎల్.ఓ.ల దగ్గర అందు బాటు లోవుంటాయని అన్నారు. 18 సం.లు నిండిన వారు రెండు కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లు,నివాస,వయస్సు ధృవీకరణ పత్రం తీసుకొని రావాలని అన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఓటర్ నమోదు సమాచారం కొరకు 1950 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసు కోవచ్చని ఆయన తెలిపారు. ఈ పోలింగ్ స్టేషన్ పరిది లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, లిస్ట్ లో ఏవైనా మార్పులు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, బి ఎల్ ఓ లు స్వరూప, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంలిఅందించిన దోకుర్ ప్రభాకర్ రెడ్డి

(ప్రజాజ్యోతి నవంబర్09/తలకొండపల్లి): తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బైరాపాక లక్ష్మమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిడోకూరి ప్రభాకర్ రెడ్డి , మృతురాలు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెపుతు స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి రూ.3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు స్థానిక కాంగ్రెస్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ గౌడ్ 1000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం కమిటీ వైస్ చైర్మన్ అంజన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు,సత్యం రెడ్డి,ఏ శ్రీకాంత్ గౌడ్,డి ఆంజనేయులు,సోప్పరి శ్రీను, సోప్పరి మహేష్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీదేవి భూదేవి సమేతలి గోవిందరాజస్వామి కళ్యాణం కమనీయం?

(ప్రజాజ్యోతి నవంబర్09/ తలకొండపల్లి) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి కళ్యాణం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జల్ గ్రామంలో గోవిందరాజస్వామి కొండపై అయ్యపరెడ్డి ఆధ్వర్యంలో" శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి కళ్యాణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.వెల్జాల్ గ్రామ వాస్తవ్యులు నాగులపల్లి ముకుందరావు రేణుక దంపతులు, స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్.శ్రీనివాస్ యాదవ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి, కూన రవి,నరేందర్ గౌడ్ శివ విజయ్ కుమార్,సూరిశెట్టి భాస్కర్,శ్రీను, పోల ప్రభాకర్, గోపాలకృష్ణ,మోహన్ గుప్త,భయ్యా ఇస్తారి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## విహారయాత్రలో వివేకానంద పాఠశాల విద్యార్థులు

సుల్తానాబాద్ నవంబర్ 9(ప్రజా జ్యోతి)
విద్యార్థులు క్షేత్ర పర్యటన వల్ల మానసిక ఉల్లాసంగా ఉంటారని పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ సుజాత అన్నారు. శనివారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని వివేకానంద పాఠశాల



డైరెక్టర్ భూసారపు రవీందర్ సుజాత ఆధ్వర్యంలో. ఒక్కరోజు విహారయాత్రకు వరంగల్ లోని రామప్ప భద్రకాళి టెంపుల్ వేయి స్తంభాల గుడి వివిధ పర్యాటక కేంద్రాలను సందర్శించి దాని యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు నేరుగా వివరించడం జరిగిందని దీనివలన స్వయంగా విద్యార్థులు చూసి నేర్చుకునే అవకాశం ఉంటుందని దానితోపాటు మానసిక ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం వివరాలను పక్కాగా సేకరించాలి

### నాణ్యమైన ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్ నవంబర్ 9(ప్రజా జ్యోతి)
ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు. సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం, పి. ఏ .సి.ఎస్ . ధాన్యం కొనుగోలు , భూపతిపూర్ గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రం, కాట్నపల్లి గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రం, పి. ఏ .సి.ఎస్ కేంద్రం , ఇంటింటి సర్వే, పెద్దపల్లి పట్టణం ధర్మారం రోడ్డు లోనీ 18 వ వార్డ్ లో ఇంటింటి సర్వే, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద వచ్చిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ల ద్వారా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పక్కగా చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని, ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కావడానికి వీల్లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి రోజు 15 కుటుంబాల వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పెద్దపల్లిలోని మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ ల్యాబ్, ఓపి విభాగాన్ని తనిఖీ చేశారు. ల్యాబ్ రిపోర్ట్ లు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆస్పత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సుల్తానాబాద్ ఏపీఎం శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### క్షేత్రస్థాయిలో కలెక్టర్లు నిరంతర పర్యవేక్షణ చేయాలి
### తెలంగాణ సర్వే ప్రక్రియను దేశం గమనిస్తోంది
### వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్లకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశాలు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 9, (ప్రజాజ్యోతి)
జిల్లాలో హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు ఎన్యూమరేటర్లతో సర్వే ప్రక్రియను పకడ్బందీగా నమోదు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,



రాజకీయ, కుల సమగ్ర సర్వేపై సీ.ఎస్. శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు జిల్లా కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సందర్శించి సర్వేను పరిశీలించాలన్నారు. సర్వే పై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి



కార్యక్రమమని, ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్న కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సర్వే మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని, నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. రాష్ట్రంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్లలో సర్వే గురించి తెలిపే హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.

**షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

షెడ్యూల్ ప్రకారం నిర్దిష్ట వ్యవధిలోగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎంతో వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం సర్వేపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే కోసం జారీ చేసిన బుక్ లెట్ లోనీ అంశాలలో ప్రకారం ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, ఫారంలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో, నిష్పక్షపాతంగా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు.
ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే గురించి గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్న ఎం.పి.డి.ఓ., తహశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతిరోజూ సర్వేపై నివేదిక సమర్పించాలని, సర్వే పూర్తయిన ఫారాలను ఎప్పటికప్పుడు కంప్యూటర్లో నమోదు చేయాలని సూచించారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ పూర్తి అయిన సర్వే ఫారాలను జాగ్రత్తగా భద్రపరచాలని అన్నారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయి, డిఆర్డిఓ శ్రీధర్, ముఖ్య ప్రణాళిక అధికారి కొమురయ్య, డిఆర్ఓ వెంకటేశ్వర్లు , జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా యూత్ కోఆర్డినేటర్ రాంబాబు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 9, (ప్రజాజ్యోతి)
ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా స త్పతి సూచించారు. (స్వీప్)ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం - 2025లో భాగంగా కరీంనగర్ జిల్లావ్యాప్తంగా శనివారం, ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.
శనివారం జిల్లాలోని పలు పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. జిల్లా కేంద్రంలోని ముకరంపురలో వాణినికేతన్ పాఠశాలలో, కొత్తపల్లి లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, రామడుగు మండలం వెదిర ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, మరణించిన వారి ఓట్లను తొలగించడంతోపాటు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మార్చిన ఓటర్లు సైతం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వన్ పర్సన్- వన్ ఓటు విధానం పాటించాలన్నారు. డబుల్ ఓట్లను తొలగించాలని సిబ్బందికి సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని. అర్హులు ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు. నూతన ఓటరు గా నమోదుకు ఫామ్ -6, ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం



- 7, సవరణలకు ఫారం - 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు. ఆన్ లైన్ ఓటర్స్. ఈసీఐ. జీవోవి. ఇన్ వెబ్ సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వారి వెంట అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, తహసీల్దార్ రాజేశ్, తదితరులు ఉన్నారు.

## ప్రజా జ్యోతి ఎఫెక్ట్ ..

- ఆందోళనకు దిగిన ఎమ్మెల్యే, దళితులు
- దళిత బందుపై స్పష్టత ఇవ్వాలంటూ నినాదాలు
- తోపులాటలో ఎమ్మెల్యేతో పాటు పలువురికి గాయాలు
- సుమారు రెండు గంటల పాటు హై డ్రామా

హుజురాబాద్, నవంబర్ 9, ప్రజా జ్యోతి :
దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయాలంటూ హుజురాబాద్ ఎమ్మెల్యే తో పాటు సుమారు వెయ్యి మంది దళితులు రోడ్ ఎక్కారు. శనివారం ప్రజా జ్యోతి దినపత్రికలో "ముదిరిన దళిత బంధు రాజ"కీ"యం" అనే శీర్షిక వార్త కథనం ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన హుజురాబాద్ ఎమ్మెల్యే,




దళితులు పెద్ద ఎత్తున అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఆందోళనలో పోలీసులకు, ఆందోళనకారులకు జరిగిన తోపులాటలో హుజురాబాద్ ఎమ్మెల్యే తో పాటు పలువురికి గాయాలు కాగా వారిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. దళిత బంధు నిధుల విడుదల విషయంపై స్పష్టత వచ్చేవరకు దళితులు ధర్నాను విరమించేది లేదని బిస్మించు కూర్చోవడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని ధర్నాను విరమింప చేశారు. ఈ సందర్భంగా దళితులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఖాతాల్లో ఉన్న డబ్బులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఖజానా నుండి కొత్తగా మేము డబ్బులు అడగడం లేదని మా ఖాతాలో ఉన్న డబ్బులననే తమకు ఇవ్వాలని వారు కోరారు. గత పది నెలలుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల చుట్టూ తిరిగిన మా గోడు పట్టించుకునే నాధుడు లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**- ఎమ్మెల్యేతో పాటు పలువురికి గాయాలు**

దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి దళితులు ఆందోళన నిర్వహించారు. ధర్నాను విరమింపజేసే సమయంలో పోలీసులకు, ఆందోళనకారులకు జరిగిన తోపులాటలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ తో పాటు దళితులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులకు గాయాలు అయ్యాయి. వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

## అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### వడ్ల కొనుగోలు కేంద్రాల పరిశీలిన.. సన్నాలకు 500 ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ దే
### ధర్మారం సొసైటీకి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు.
### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

జమ్మికుంట,నవంబర్9,ప్రజాజ్యోతి :
సన్నవడ్లు పండించిన ప్రతి ఒక్క రైతుకు మద్దతు ధరతో పాటు



బోనస్ 500 ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం నాడు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం,రామన్నపల్లిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడున్న రైతులతో ధాన్యం కొనుగోలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల విషయంలో చిత్తశుద్ధిగా ఉందని రైతు పండించిన పంట చివరిగింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసానిచ్చారు. ఇప్పటికే వ్యవసాయశాఖ అధికారులతో,మిలర్లతో మాట్లాడామని ధాన్యం దింపుకునే సమయంలో మిల్లర్లు ఎలాంటి ఇబ్బంది పెట్టకూడదని ఆదేశాలు ఇచ్చామని అన్నారు. రైతులు తీసుకువచ్చే వడ్లని ఆరబెట్టుకుని తీసుకురావాలని తేమశాతం 17 లోపు ఉన్నట్లయితేనే కొనుగోలు చేయడం జరుగుతుందని ఏ గ్రేడ్ రకం క్వింటాల్ 2320 రూపాయలు, సాధారణ రకం 2300 చొప్పున కొనుగోలు చేస్తామని తెలిపారు.. రైతులు పట్టా పాస్ పుస్తకం, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ లు, అందించాలని తెలిపారు...ధర్మారంలో గల సొసైటీ నూతన భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## సర్వే షెడ్యూల్ పై ముందస్తు ప్రచారం చేయాలి

- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

పెద్దపల్లి / సుల్తానాబాద్ నవంబర్ 9(ప్రజా జ్యోతి)
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభోత్సవం సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర సిఎస్ శాంతి కుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే నిర్వహణకు హౌస్ లిస్టింగ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లు విజయవంతంగా పూర్తి చేసినందుకు అధికార యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. హౌస్ లిస్టింగ్ కార్యక్రమంలో వచ్చిన ఇండ్ల సంఖ్య ఆధారంగా ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్, 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్ వైజర్ లను నియమించుకొని సర్వే చేపడుతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. 15 రోజుల పాటు నిరాటంకంగా సర్వే చేయాలని, ఒక కుటుంబాన్ని కూడా వదలకుండా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. సర్వే షెడ్యూల్ సంబంధించి ముందస్తుగా గ్రామాలలో వార్డులలో సమాచారం అందించాలని, ఏ సమయంలో సర్వే బృందాలు ఇండ్లకు వస్తాయో విస్తృతంగా ప్రచారం చేయాలని, సర్వే సమయంలో కుటుంబ సభ్యులు ఇంటి వద్ద అందుబాటులో ఉండే విధంగా ముందస్తు సమాచారం అందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. సర్వే సమయంలో ఇంటి వద్ద కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు వివరాలు రేషన్ కార్డ్ పట్టా పాస్ పుస్తకాల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని డిప్యూటీ సీఎం ప్రజలను కోరారు. రాష్ట్రంలోని వివిధ వర్గాల ఆర్థిక సామాజిక స్థితిగతులను తెలుసుకొని వారిని వృద్ధిలోకి తీసుకువచ్చేందుకు సరైన పథకాల రూపకల్పన



కోసం సమాచార సేకరణకు మాత్రమే ఈ సర్వే నిర్వహిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. సర్వే నిర్వహణ సమయంలో ప్రజలు ఎక్కడైనా ఎందుకు సమాచారం సేకరిస్తున్నారని అడిగితే అధికారులు వివరించాలని, ఈ సర్వే కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలకు కోత విధించడం ఉండదని తెలియజేయాలని, ప్రజల అపోహలను దూరం చేసి సంపూర్ణ వివరాలు సేకరించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు.
హౌస్ లిస్టింగ్ పూర్తయినందున నేటి నుంచి ఇంటింటికి తిరుగుతూ సర్వే ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ చేసిన సర్వేలో కనీసం 10 శాతం మేర ఇండ్లను సూపర్ వైజర్ క్రాస్ చెక్ చేసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సర్వే వివరాలను ప్రతిరోజు ఎన్యుమరేటర్ల మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద అప్పగించాలని తెలిపారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు తగు చర్యలు



తీసుకోవాలని , ఎప్పటికప్పుడు ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు విజయవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య ,సురేష్ , జిల్లా పరిషత్ సీఈఓ, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాశ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

పాల్వంచ(రూరల్), నవంబర్ 09,(ప్రజాజ్యోతి):
శనివారం నాడు పాల్వంచ మండలం లోని గ్రామపంచాయతీల లో సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే –సమగ్ర ఇంటింటి కుటుంబ




సర్వే ప్రారంభం అయింది, అందులో భాగంగా జగన్నాధపురం గ్రామ పంచాయతీ నందు జరుగుచున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమమును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ విద్యానందన పరిశీలించడం జరిగింది. ప్రతి కుటుంబాన్ని ఎటువంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి వివేక్, ఎంపీఓ బొగ్గ నారాయణ, కార్యదర్శులు సాయిరాం, మోషే తదితరులు పాల్గొన్నారు

## దేవస్థానం వసతి గృహం పై నుండి పడి మృతి

భద్రాచలం టౌన్ , నవంబర్ 9(ప్రజాజ్యోతి ):
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి వసతి గృహం భవనం నుంచి ప్రమాదవశాత్తు జారీ పడి ఓ భక్తుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం సీఆర్ కార్యాలయం సమీపంలోని రామాసదనం పై అంతస్తు నుంచి చెన్నైకు చెందిన రామకృష్ణ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలతో మరణించినట్లు స్థానికులు చెప్పారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

టేకులపల్లి, నవంబర్09,ప్రజాజ్యోతి :
టేకులపల్లి మండలంలోని సులనగర్ గ్రామంలో సమగ్ర ఇంటింటి సర్వే ను






పరిశీలించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పటేల్ శనివారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వేలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులకు పలు సూచనలు చేశారు.సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేసుకోవాలి అని, అలాగే సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైనఖచ్చితంగాస్టిక్కర్లుఅంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలనుసరిగ్గానింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారం జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతోఎట్టిపరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. సమగ్ర సర్వే అని ఫోన్ లా ద్వారా ఎవరికి ఎటువంటి సమాచారం ఇవ్వద్దు. ప్రభుత్వం నుంచి జరిగే సర్వే ఎట్టి పరిస్థితులను ఫోన్ ద్వారా సర్వేను నిర్వహించబోమని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగ భవాని, ఎంపీడీవో రవీందర్ రావు, ఎంఈఓ గణేష్ గాంధీ, ఏపీవో శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం

రాష్ట్ర దళిత బంధు సాధన సమితి సభ్యులు


భద్రాచలం టౌన్ ,నవంబర్ 9( ప్రజాజ్యోతి )
దళిత బంధు లబ్ధిదారుల తరపున పోరాటం చేస్తూ వారికి అండగా నిలిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టును తీవ్రంగా రాష్ట్ర కమిటీ తరపున ఖండిస్తున్నామని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి భద్రాచలం నియోజకవర్గం సభ్యులు కిసరి యువరాజ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం పోరాడే నాయకుల పట్ల ఇలా దుర్మార్గంగా వ్యవహరించడం సరికాదుని,శాంతియుతంగా దళిత బంధు లబ్ధిదారుల దరఖాస్తులు స్వీకరించడానికి వచ్చిన ఒక ఎమ్మెల్యేని పోలీసుల నిర్బంధించి భయపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గం అని అన్నారు. కౌశిక్ రెడ్డి కీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రెండో విడత దళిత బంధు లబ్దిదారులు అందరు అయన పక్షాన అండగా ఉంటామని అన్నారు. దళితుల కోసం పోరాడే ఏ నాయకుడైన పార్టీలకు అతీతంగా కాపాడుకుంటాం అని వారు తెలిపారు. ప్రభుత్వం దళితుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ఇలాంటి కవ్వింపు చర్యలు పక్కకు పెట్టి ఇప్పటికైనా దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# సర్వే పకడ్బంధీగా చేపట్టాలి

- రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి
- కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఉపముఖ్యమంత్రి సమీక్ష

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :
హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో సమగ్ర కుటుంబ సర్వే నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఉ పముఖ్యమంత్రి, సీఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లను, అధికారులను, ఎన్యూమరేటర్లను అభినందించారు. కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ ప్రక్రియకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలన్నారు. సర్వే ప్రక్రియపై యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నదని తెలిపారు. ఇంటింటి సమగ్ర సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు.



ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని ఆయన అన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తాయని, వెంటనే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని, ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.
వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ, సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్ లోని మొత్తం అంశాలపై ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ బాధ్యులు సూపర్ చెక్ చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ ఎ. శ్రీనివాస్, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఖమ్మం డివిజనల్ పంచాయితీ అధికారి రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చివర గింజ వరకు కొంటాం..!

మద్దతు ధర ఇస్తాం... రైతులు అధైర్య పడొద్దు

డిసెంబర్ పూర్తి లోగా పెండింగ్ 13 వేల కోట్ల రుణమాఫీ

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి/షాదీముబారక్ చెక్కులను పంపిణీ

పాలేరు నవంబర్ 09 ప్రజా జ్యోతి:
రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస



రెడ్డి అన్నారు. కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ/షాదీ ముబారక్ చెక్కులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ వరి పంట సాగు చేసిన రైతులు నిర్భయంగా ఉండాలని, చివరి గింజ వరకు మద్దతు ధరపై ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అదే విధంగా సన్న వడ్లకు క్వింటాల్ కు అదనంగా రూ. 500 రూపాయలు చెల్లిస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల పట్ల ఎలా వ్యవహరించాయో అందరికీ తెలుసన్నారు. ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఉన్న అప్పులు తీరుస్తూ, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, మరో 13 వేల కోట్లు మాఫి చేయాల్సి ఉందని, డిసెంబర్ నెలాఖరు నాటికి పెండింగ్ రుణమాఫీ చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం వచ్చిన పది నెలల వ్యవధిలో 57 వేల పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల భర్తీకి



పరీక్షలను నిర్వహించామని, డిసెంబర్ నెలలో వారికి ఉ ద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా 61 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 61,07,076 ల చెక్కులను పంపిణీ చేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో ఇటీవలి వరదల్లో మృతి చెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుమారులు షేక్ యూసుఫ్, షేక్ షరీఫ్ లకు కూసుమంచి మండల కేంద్రంలో ఇండ్ల స్థల పట్టాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్ల బండ్లు ద్వారా జరిగే ఇసుక తొలకాలను అడ్డుకోవడం సరైంది కాదు

**స్థానిక నిర్మాణాలకు ఎడ్ల బండ్లు ద్వారా ఇసుక తోలడం నేరమా..??**

**ఉమ్మడి రాష్ట్రం లోనే ఎడ్ల బండ్లతో ఇసుక తొలకాలకు అనుమతి ఇస్తూ జీఓ ఇచ్చారు**

**ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక స్థానిక వినియోగదారులకు అందిస్తూ ఎంతో మంది దానిపై ఆధారపడి తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు**

**మధిర ప్రాంతం లో స్థానిక అవసరాలకు ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తొలకాలకు అనుమతి ఇవ్వాలి**

**ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తోలే వారికి మద్దతుగా నిలిచిన లిమాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

మధిర ఆర్సి ప్రజా జ్యోతి
ఎడ్ల బండ్ల ద్వారా మధిర ప్రాంతం లో జరిగే ఇసుక



తోలకాలను అధికారులు అడ్డుకోవడం సరైంది కాదని మాజీ జడ్పీ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. శనివారం నాడు మధిర పట్టణం లో ఇసుక తోలుతున్న ఎడ్ల బండ్లను అధికారులు అడ్డుకోగా విషయం తెలుసుకున్న లింగాల కమల్ రాజు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలసి వెళ్లి ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తోలే వారికి మద్దతుగా నిలిచారు తాసిల్దార్ కార్యాలయానికి మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి వెళ్లి మండల తహసీల్దార్ తో అలానే సీఐ తో మాట్లడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తొలకాలకు ఉమ్మడి రాష్ట్రం లోనే అనుమతి ఇస్తూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చిన జీఓ విషయాన్ని గుర్తు చేస్తూ ఆ జీఓ కాపీలను అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అవసరాలకు ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక



తోలడం నేరమా అని ప్రశ్నించారు. ఎడ్ల బండ్ల ద్వారా స్థానిక అవసరాలకు వినియోగదారులకు అందిస్తూ ఎంతో మంది అ వృత్తిపై ఆధారపడి తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తొలకాలు జరుగుతున్నాయి అని ఇప్పుడు అడ్డుకోవడం వల్ల ఎడ్ల బండ్ల తో ఇసుక తొలి కుటుంబ అవసరాలను తీర్చుకునే వారితో పాటుగా చిన్న, చిన్న నిర్మాణాలు చేసుకునే వారు నష్టపోతారని తెలిపారు తక్షణమే ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తోలకాలకు అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట మధిర సహకార సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల, పట్టణ పార్టీ కార్యదర్శులు అరిగే శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు యన్నంశెట్టి అప్పారావు, ఇక్బాల్, నాయకులు ఆళ్ల నాగబాబు, జెవి రెడ్డి, కపిలవాయి జగన్మోహనరావు, జగన్నాథ చారి, పరిషా శ్రీనివాసరావు, చిదిరాల రాంబాబు సహ పలువురు పాల్గొన్నారు.

## వైద్యశాల మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఇల్లందు, నవంబర్ 9, ప్రజాజ్యోతి:
రూ. 65 లక్షల టిజియంఐడిసి నిధులతో చేపట్టనున్న ఇళ్లను ప్రభుత్వ వైద్యశాల మరమ్మత్తు పనులను పూర్తి నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రూ. 65 లక్షల టిజియంఐడిసి నిధులతో చేపట్టిన ఎలక్ట్రికల్, డ్రైనేజ్, ర్యాక్స్, రూఫ్ లీకేజ్ పనులు జాప్యం చేయకుండా చూడాలని కాంట్రాక్టర్ ను కోరారు. నిధులు మంజూరు చేసి 3 నెలలు కావస్తున్న పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయన్నారు. అనంతరం వైద్యశాలలో కలియ తిరుగుతూ ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా. హర్షవర్ధన్, వైద్యులు డా. బన్సీ, డా. రాంనివాస్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేలో ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు పక్కాగా నమోదు చేసుకోవాలి

ఇల్లందు, నవంబర్ 9, ప్రజాజ్యోతి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల



వివరాలు పక్కాగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. శుక్రవారం ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును పరిశీలించారు. సర్వేకు సంబంధించిన ఫారం ను సక్రమంగా నింపుతున్నారా లేదా అనేది పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే చేసిన ప్రతి ఒక్క ఇంటి గోడపై కచ్చితంగా స్టిక్కర్ అంటించాలని కోరారు. ప్రతి ఇంటిలోని మర్యాదపూర్వకంగా



వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి అర్థం అయ్యే విధంగా వివరించాలన్నారు. సర్వే చేసిన షెడ్యూల్ ఫారం జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. సమగ్ర సర్వే అని ఫోన్ ద్వారా ఎవరికి ఎటువంటి సమాచారం ఇవ్వవద్దని, ప్రభుత్వం నుంచి జరిగే సర్వే ఎట్టి పరిస్థితులను ఫోన్ ద్వారా నిర్వహించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే బృందం అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం..!

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ

నందిగామ, నవంబర్ 09(ప్రజాజ్యోతి): నందిగామ మండల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని నందిగామ మండల కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీలకతీతంగా ప్రజలకు సహాయ సహకారాలతో మౌలిక వసతులు కల్పిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు మంచి గుర్తింపు ఉంటుంది అన్నారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మెలగాలని, పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు.

## గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ

కొడిమ్యాల,నవంబర్ 09,(ప్రజాజ్యోతి): మండలంలోని కొనాపూర్ గ్రామంలో శనివారం గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు,10 మందికి వెయ్యి రూపాయలు పెన్షన్





అందజేశారు.కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ప్రాజెక్టు డైరెక్టర్ జోగు పౌల్,మండల కో ఆర్డినేటర్ దీకొండ కళ్యాణ్ వర్మ,కవిత,కార్తిక్, సుమలత,గంగాధర్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా సర్వే చేపట్టాలి :మంచ్యా నాయక్

- ఏన్యుమరేటర్స్ కు అవగాహన కార్యక్రమం
- తప్పులు లేకుండా సర్వే చేయాలి
- ప్రజలకు అర్థమయ్యేలా వివరించి, సమాచారం సేకరించాలి
- సర్వే లో పాల్గొననున్న 82 ఏన్యుమరేటర్స్, 7 గురు సూపర్ వైజర్ లు
- అవగాహన సదస్సులో సమగ్ర కుటుంబ సర్వే ప్రత్యేక అధికారి మంచ్యా నాయక్

చింతలపాలెం నవంబర్ 9 (ప్రజా జ్యోతి) :- సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేని పకడ్బందీగా చేపట్టాలని సమగ్ర కుటుంబ సర్వే ప్రత్యేక అధికారి మంచ్యా నాయక్ అన్నారు. చింతలపాలెం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఏన్యుమరేటర్స్, సూపర్ వైజర్ లకు కుటుంబ సర్వేపై



అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపాలెం మండలంలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా 82 ఏన్యుమరేటర్స్ 7 సూపర్ వైజర్ లు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు అందుబాటులో ఉండి ఏన్యుమరేటర్స్ కి సహకరించాలని కోరారు. ఏన్యుమరేటర్స్ గా ఎస్జిటి టీచర్స్, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్లు, వివోఏలు ఉన్నారని ఎటువంటి అపోహలకు పోకుండా కుటుంబ సర్వేకు సహకరించాలని, ఇప్పటికే ఇంటింటికి స్టిక్కర్స్ అంటించారని తెలిపారు. అనంతరం ఎమ్మార్వో సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రతి ఇంటికి ఏన్యుమరేటర్ వెళ్లాలని, ప్రజలలో ఉన్న అపోహలను తొలగించాలని, ప్రజలకు అర్థమయ్యేలా వివరించి, సమాచారం సేకరించాలని ప్రతి కుటుంబం ఈ సర్వేలో పాల్గొనే విధంగా చూసుకోవాలని ఏన్యుమరేటర్స్ కోరారు. అనంతరం ఏన్యుమరేటర్స్ కు మెటీరియల్ కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భూపాల్ రెడ్డి, ఏవో శశాంక్, పంచాయతీ కార్యదర్శులు, ఏన్యుమరేటర్స్ పాల్గొన్నారు.

## పాలన అంటే ఆషామాషీ కాదు

మొదటిపేజీ తరువాయి..

కామెంట్స్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు పూర్తయ్యిందని.. ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని గులాబీ బాస్ కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు హైరానా కావాల్సిన అవసరం లేదన్నారు. పార్టీపై ప్రజలు చాలా విశ్వాసంతో ఉ న్నారన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. పాలన అంటే ఒట్టి మాటలతో నడిచేది కాదన్నారు. అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి.. వీన్ని లోపల వేయాలని బీఆర్ఎస్ చూడదన్నారు. 'ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. సమసమాజ నిర్మాణం చేయాలి. పది మందికి లాభం చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో.. ఏం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. అది చేస్తాం.. ఇది చేస్తామని పిచ్చి మాటలు తమకు రావా? అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికా? లేక మాటలతో కాలయాపన చేయడానికా? అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పార బట్టారు. తాము తమ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువే అమలు చేశామని కేసీఆర్ గుర్తు చేశారు. అడగని పథకాలు కూడా అమలు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వందశాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడాల్సిన పని లేదని పార్టీ శ్రేణులకు భరోసారి ఇచ్చారు. అరెస్టులకు, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. లీగల్‌గా పోరాడుదామని పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అందరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. నిజానికి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కేసీఆర్ పూర్తిగా సైలెంట్ అయిపోయారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు పరిమితం అయ్యారు. ఆస్పత్రిలో ఆపరేషన్, విశ్రాంతి కారణంగా కొన్ని నెలలు ఆయన ప్రజలకు దూరంగా ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ తరఫున ప్రచారం నిర్వహించారు. ఆ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాకపోవడంతో తీవ్ర నైరాశ్యానికి గురయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక రోజు సమావేశానికి హాజరైన కేసీఆర్.. ఆ తరువాత మళ్లీ జాడ లేకుండా పోయారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ప్రజా క్షేత్రంలోకి వచ్చింది లేదు. వచ్చి మాట్లాడింది లేదు. కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలోనే ఉంటూ.. పార్టీ ముఖ్యనేతలు వచ్చినప్పుడు కలుస్తూ.. వారికి కీలక సూచనలు చేస్తున్నారు. దాదాపు 5 నెలల తరువాత కేసీఆర్ మళ్లీ తన నోరు విప్పి.. పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ విధానాలను తప్పుపడుతూ.. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనంటూ తన పార్టీ క్యాడర్‌లో జోష్ నింపే ప్రయత్నం చేశారు.

## మూసికన్నా రేవంత్ నోరు అబద్ధాల కంపు

మొదటిపేజీ తరువాయి..



ఈ సందర్భంగా హరీష్ రావు మాటాడుతూ మూసి మురికి కన్నా బూతుపురాణం మాట్లాడడంలో రేవంత్ రెడ్డి నోటి కంపు ఎక్కువని విమర్శించారు.రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకంగా ఉ ండాల్సిన నాయకుడు సోయి లేకుండా మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరవాలన్నారు. రైతు బంధు, రుణ మాఫీ, ధాన్యం కొనుగోళ్ళ కోసం రైతు దీక్ష చేస్తున్నాం. తెలంగాణకు కొనుగోళ్ళ కోసం రైతు దీక్ష చేస్తున్నాం.తెలంగాణ కు జరుగుతున్నా అన్యాయాన్ని ఎత్తి చూపెందుకే రైతు దీక్ష చేపట్టమని పేర్కొన్నారు. ఎన్నికల్లో చెప్పని ఎన్నో హామీలు నెరవేర్చిన ఘనత కేసీఆర్ ది ఐతే ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా మహారాష్ట్ర ఎన్నికలలో రేవంత్ రెడ్డి అమలు చేశామని చెప్పడం సిగ్గుచేటని ఏద్దేవా చేశారు.రైతు భాంధవుడు సీఎం మా కెసిఆర్ అంటూ ఇతర రాష్ట్రాల్లోనూ అభీవర్ణించిన తీరును గుర్తు చేశారు.కల్లాల వద్దకు సీఎం, మంత్రులు రావాలి.. రైతుల గోస తెలుస్తది రైతు భరోసా ఇచ్చే దాక కాంగ్రెసోళ్లను నిలదీయండి. రైతులు రోడ్ల మీద.. మంత్రులు గాలిమోటార్లలో గాలిలో తిరుగుతూ విహార యాత్రలు చేస్తుండ్రు రేవంత్ కు మహారాష్ట్ర కు డబ్బు మూటలు పంపేపనిలో ఉ న్నారు.డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని చెప్పి మోసం చేసాడని ఆరోపించారు.రుణమాఫీ చేయలేదని అడిగితె దేవుళ్ళ మీద ఓట్లు పెట్టిన చరిత్ర రేవంత్ దని దుయ్యబట్టారు.దేశంలో దేవుణ్ణి మోసం చేసిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యణించారు. రేవంత్ రెడ్డి వచ్చాక గ్యారెంటీ లకు, బాండ్ పేపర్లకు విలువ లేకుండా పోయిందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిండ్రు కాంగ్రెసొళ్ళని పాతర వేయాలని పిలుపు నిచ్చారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ కే దక్కిందన్నారు.బిఆర్ఎస్ పార్టీ కొట్లాడితేనే కొంత నైనా రుణమాఫీ అయిందని తెలిపారు.పంద్రాగస్టు లోపల రుణమాఫీ చేస్తానని నాతో ఛాలెంజ్ విసిరి ఏమైందన్నారు. ఇండ్లు ఎక్కడ కులగొట్టిండ్రు అక్కడ నుండి పాదయాత్ర స్టార్ట్ చేద్దాం రా రేవంత్ రెడ్డి అంటూ హరీష్ రావు సవాల్ విసిరారు.ఆంధ్ర బాబుల బ్యాగులు మోసి తెలంగాణ ఉద్యమ కారులమీద తుపాకీ పెట్టిన రేవంత్ మాకు నీతులు చెప్పేది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ సవాల్ కు నేను రేడి ఎక్కడ ఇండ్లు కూలగొడితే అక్కడ నుంచి చేద్దాం రేవంత్ రెడ్డి డైవర్శన్ పాలిటిక్స్ చేస్తున్నారని



ఆరోపించారు.రేవంత్ ది తిట్లు అయితే బిఆర్ఎస్ ది కిట్ల సర్కార్ అని విమర్శించారు.అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలే మూసీ మురికి కంటే రేవంత్ నోటి కంపు ఎక్కువగా ఉ ందని పేర్కొన్నారు. మాటలు కాదు ప్రజలకు చేతలు చూపించు అని మండి పడ్డారు.రేవంత్ అందితే జుట్టు.. లేదంటే అబద్దాలు మాట్లాడుతుండు అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారెంటీల గారేడీ అర్థమైంది.. మహారాష్ట్ర లోనూ ఓటమి తప్పదని అన్నారు. నమ్మి కాంగ్రెస్ కు ఓటేస్తే మోసం చేశారు.పత్తి రైతుకు మద్దతు ధర రావట్లేదన్నారు. ఎందుకు విజయోత్సవం చేయాలి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలుపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున గౌడ్ , బట్టి జగపతి,మాజీ లు ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్, యువత అధ్యక్షులు సంతోష్ రావు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఎండుగుల కృష్ణ ,సిడిసి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్, అరిగె రమేష్ స్థానిక మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్, సొసైటీ చైర్మన్ ఎన్ మనోహర్ వైస్ చైర్మన్ రాజా గౌడ్, మాజీ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ధిరాములు ఉదయ వేమారెడ్డి ముత్యం ప్రవీణ్ కుమార్ విష్ణువర్ధన్ రెడ్డి యువ నాయకులు రవితేజ రెడ్డి సాయిబాబా గౌడ్ ఆంజనేయులు ఆరె రవీ రావు,రంగారెడ్డి కే యాద గౌడ్ గౌరీ శంకర్ మాజీ సర్పంచ్ గోదావరి వెంకటేశం గుప్తా జంగిటి పోచయ్య మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య వినోద్ నాయక్ పి వెంకటేశం మాజీ ఉపసర్పంచ్ సిహెచ్ రాములు గ్యాస్ కృష్ణ ఎండి ఖదీర్ పి నర్సింలు ఎల్ శ్రీను నాయక్ వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో దివ్యాంగులకు "సదరం" ఇక్కడే ఏర్పాటు చేస్తాం

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

రోగం చిన్నదైనా ఎంతో ఆందోళనతో రోగులు వస్తారు

రోగుల ఆందోళనను తగ్గించే బాధ్యత వైద్యులదే

వైద్యం కోసం వచ్చే ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

నందిగామ, నవంబర్ 09(ప్రజాజ్యోతి): కొత్తగా దివ్యాంగ పరీక్షల కోసం వచ్చేవారు హైదరాబాద్ లోని మణికొండ, వనస్థలిపురం ప్రాంతాలకు వెళ్లి ఎన్నో కష్టాలు నష్టాలు వయా ప్రయాసలకు



ఓర్చుకుంటున్నారని ఇకపై అలా జరగకుండా సదరం క్యాంపు స్థానికంగా ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ప్రకటించారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యనిర్వాహక అధికారి ఆద్వర్యంలో జరిగిన అడ్వైజరీ కమిటీ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైద్యులు, ఇతర సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. దివ్యాంగులు ఎంతోమంది పరీక్షల కోసం హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుందని, వారి పరిస్థితి ఎంతో బాధాకరంగా ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకుని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే సదరం పరీక్షలు జరిగే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు చేపడతానని ప్రకటించారు. సదరం క్యాంపుల్లో డాక్టర్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడం కోసం ఎంతో దూరం దివ్యాంగులు వెళ్తున్నారని వారు ఎన్నో ఆపసోపాలు పడుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇకపై అలా జరగకుండా ప్రత్యేకంగా ఇక్కడే సదరం ఏర్పాటు జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు.

**వైద్యం కోసం వచ్చే వారిని ఆదరించండి..**

షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే నిరుపేద ప్రజలను



సిబ్బంది ఆదరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. చిన్న రోగమైన ఎంతో బాధతో తనకు తెలియక ఆందోళనతో వస్తాడని అలాంటి వారిని ఆందోళనకు మానసిక ఒత్తిడికి దూరం చేసే బాధ్యత వైద్యులపై ఉంటుందని గుర్తు చేశారు. వచ్చిన రోగిని పరీక్షించకుండా చికాకుతో వ్యవహరించడం, ఇక్కడ ట్రీట్మెంట్ ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయడం లాంటివి మానుకోవాలని హితబోధ చేశారు. పేదవాళ్లు తమ ఆర్థిక పరిస్థితి బాగోక ఎంతో నమ్మకంతో ఆసుపత్రికి వస్తానని అలాంటి వారిని చేరదీసి వారిలోని ఆందోళనను పోగొట్టాల్సిన కనీస బాధ్యత వైద్య సిబ్బందిపై ఉంటుందన్నారు. దవాఖానాలో విధి నిర్వహణ సమయంలో అందరూ హాజరై ఉండాలని ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆసుపత్రిలో ఏవైనా కొరత ఉంటే దానిని తమ దృష్టికి తీసుకురావాలని సౌకర్యాలు వసతుల విషయంలో కూడా తమకు చెప్పాలని పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేసేలా ఎవరు వ్యవహరించకూడదని ఎమ్మెల్యే శంకర్ హెచ్చరించారు.

## దళితుల ధర్నాతో దద్దరిల్లిన హుజురాబాద్

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. ఇంట్లోంచి బయటకు వస్తున్న కౌశిక్ రెడ్డిని పోలీసులు నిలువరించాలని చూసిన ఎంతకు వినకుండా వేల మందిని వెంట వేసుకొని అంబేద్కర్ చౌరస్తా కు చేరుకున్నాడు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల



వేసిన అనంతరం డప్పు కొడుతూ ధర్నాకు దిగారు. పోలీసులు ఎంత వారించినా దళితులు సైతం పోలీసులతో వాగ్వాదానికి దిగి తమకు రెండో విడత దళిత బంధ్ వెంటనే అందించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ధర్నాకు దిగిన కౌశిక్ రెడ్డికి పోలీసులకు మధ్య తీవ్ర వాగ్దానం జరిగింది. పోలీసులు ఎంత ప్రయత్నించినా కౌశిక్ రెడ్డి వినకుండా ధర్నాకు దిగారు. కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసేందుకు పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేసినా దళితులంతా అడ్డుగా నిలుచున్నారు. కొంతమంది పోలీసులు తీసుకువచ్చిన వాహనాలకు అడ్డం పడుకొని



తమ నిరసన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అనంతరం కోపంతో రగిలిపోయిన దళితులంతా కలిసి ప్రభుత్వానికి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చౌరస్తాలో బైటాయించారు. కౌశిక్ రెడ్డి వెంటనే విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళితులంతా కలిసి మా కోసం కొట్లాడే నాయకున్ని ఎలా అరెస్టు చేస్తారంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సుమారు రెండు గంటల పాటు పోలీసులు ఆందోళన కారులను నిలువరించేందుకు ప్రయత్నించిన వినకుండా ధర్నాకు దిగారు. ఒకవైపు పోలీసులు ధర్నా విరమింపచేస్తుంటే మరోవైపు మరికొంతమంది వచ్చి ధర్నాకు కూర్చున్నారు. ధర్నాకు దిగిన దళితులు ఎంతకు వినకపోవడంతో కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు హుజురాబాద్ జమ్మికుంట సిఐలు తిరుమల్ గౌడ్, వరగంటి రవి ధర్నాను విరివింపజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, మొలుగు సృజన, పూర్ణచందర్, మారెపల్లి సుశీల తోపాటు దళిత సంఘాల నాయకులు దళితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




**- ఎమ్మెల్యేకు అస్వస్థత....**

దళిత బంధు రెండో విడత విడుదల చేయాలంటూ ధర్నాకు దిగిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి పోలీసులకు మధ్య జరిగిన తోపులాటలో ఎమ్మెల్యే అస్వస్థతకు గురయ్యారు. తోపులాటలో అస్వస్థతకు గురైన ఎమ్మెల్యేను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు.

**- కేసులు పెట్టిన, ప్రాణం పోయినా దళితులకు అండగా ఉంటా**

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

దళిత బంధు రెండో విడత విడుదల సందర్భంగా అస్వస్థతకు గురి అయిన అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తనపై ఎన్ని కేసులు పెట్టిన చివరకు తన ప్రాణం పోయినా దళితులకు అండగా ఉంటానని ఆయన అన్నారు. దళిత బంధు రెండో విడత విడుదల చేసే వరకు ఊరుకునేది లేదని అన్నారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి దళిత కుటుంబాలకు ఒక్క కుటుంబానికి 12 లక్షలు ఇస్తానని చెప్పారని, వెంటనే ప్రతి దళితునికి 12 లక్షలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని రెండో విడత దళిత బంధు బాధితులందరికీ కెసిఆర్ వారి అకౌంట్లో వేసిన పదిలక్షలను ఫ్రిజింగ్ ఎత్తివేసి వారికి ఇవ్వాలని అన్నారు. దళిత బందు ఇవ్వకుంటే ఇంతకంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

**- పలువురికి గాయాలు, అస్వస్థత**

దళిత బందు రెండో విడత ధర్నాలో భాగంగా పోలీసులకు దళితులకు మధ్య జరిగిన తోపులాటలో కొంతమంది దళితులతో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు అస్వస్థతకు గురయ్యారు. రాకేష్ అనే దళితు యువకుడు పూర్తి అస్వస్థతకు గురి కావడంతో పాటు హర్షద్, నాని, రక్షిత్ లక్ష్మి లకు గాయాలయ్యాయి.

## మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కేకు ముక్కల్లా ప్రాజెక్టులు

మొదటిపేజీ తరువాయి..

ముక్కల్లా పంచారు. ఎల్ అండ్ టీ, ఎన్‌సీసీ(నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ) లాంటి కంపెనీలను కాదని ఎక్కువ కోట్ చేసిన మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలా కట్టబెడుతారు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదానికి కారణమైన మేఘాను బ్లాక్ లిస్టులో పెట్టాల్సింది పోయి మేఘాకే ఈ ప్రాజెక్టును గిఫ్ట్‌గా ఇచ్చారు. కాంగ్రెస్ ఖజానా నింపుకునేందుకు తెలంగాణను ఏటీఎంగా వాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంటే రూ. 4,350 కోట్ల ప్రజాధనాన్ని కొందరికి అప్పగించారు. ఈ అవినీతి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉ ంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. అయితే మొదట టెక్నికల్ బిడ్స్ తెరిచి నిర్మాణ సంస్థల అర్హతలు, సాంకేతిక అంశాలను అధికారులు పరిశీలించారు.




ఎల్ అండ్ టీ, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అనర్హతకు గురైనట్లు అధికారులు తెలిపారు. ప్రైస్ బిడ్స్ తెరవగా మిగిలిన రెండు సంస్థలు ఒక్కో ప్యాకేజీ దక్కించుకున్నాయి. మొదటి ప్యాకేజీ కింద రూ. 1,134.62 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.9 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్-1గా నిలిచింది. 4.85 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్-2గా నిలిచింది. రెండో ప్యాకేజీ కింద రూ. 1,126.85 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.95 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్-1గా, 4.80 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్-2గా నిలిచాయి.

## ఇక్కడ మీకేం పని..?

మొదటిపేజీ తరువాయి..

లెక్కలు చేప్పేది లేదని, రీడింగ్ తీయొద్దంటూ అడ్డుకున్నారు. మీరు ఎవరికైనా చెప్పుకోండని బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో విషయాన్ని తెలంగాణ ఇరిగేషన్ అధికారులకు, కేఆర్ఎంబీ సమాచార గ్రూపులతో పాటు అధికారులకు నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణ ఇరిగేషన్ సిబ్బంది సమాచారం అందించారు. దీంతో ఇరు రాష్ట్రాల అధికారులను కేఆర్ఎంబీ అధికారులు సర్దిచెప్పారు. గతేడాది నవంబర్‌లో నాగార్జున సాగర్ డ్యామ్‌పై తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడిన విషయం తెలిసిందే. ఇరు రాష్ట్రాల మధ్య జలవివాదం తలెత్తడంతో ఏపీ, తెలంగాణ పోలీసులు డ్యామ్‌పై పెద్దఎత్తున మోహరించారు. డ్యాప్‌పై కంచెలు వేసి ఇరువైపులా భారీగా బలగాలను దించడంతో యుద్ధవాతావరణం నెలకొన్నది. సరిగ్గా ఏడాది తర్వాత మళ్లీ నవంబర్‌లోనే ఇరు రాష్ట్రాల మధ్య వివాదం చెలరేగడం విశేషం.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967